# రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ ఉద్యోగుల బదిలీ ప్రక్రియ జిల్లాలో పారదర్శకంగా జరగాలి...






## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం/ తల్లాడ జూలై 10 (అక్షరంన్యూస్)

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ ఉద్యోగుల బదిలీ ప్రక్రియ జిల్లాలో పారదర్శకంగా జరగాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లో ప్రభుత్వ ఉద్యోగుల బదిలీ ప్రక్రియపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉద్యోగ బదిలీలపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ బదిలీలకు అవకాశం ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, జిల్లా క్యాడర్ పోస్టుల బదిలీ ప్రక్రియ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసే కమిటీ పర్యవేక్షిస్తుందని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులలోని నిబంధనల ప్రకారం 4 సంవత్సరాలు ఒకే చోట సర్వీసు పూర్తి చేసిన సిబ్బందిని తప్పనిసరిగా బదిలీ చేయాలని, అదే సమయంలో 2 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగులు బదిలీ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని, జూలై 9 నుంచి జూలై 12 వరకు బదిలీల కొరకు దరఖాస్తులు స్వీకరించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రతి ప్రభుత్వ శాఖ తమ పరిధిలో నాలుగు సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసి తప్పనిసరిగా బదిలీ కావాల్సిన ఉద్యోగులు, శాఖ పరిధిలోని ఖాళీల తుది జాబితాను రూపొందించి ఉద్యోగస్తులకు అందుబాటులో పెట్టాలని, రెండు సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న ఉద్యోగులు బదిలీ కోసం దరఖాస్తు సమర్పించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులలోని ప్రాధాన్యత క్రమం వరుసలో బదిలీలు చేపట్టడం జరుగుతుందని, జిల్లా స్థాయి క్యాడర్ బదిలీ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా ఎటువంటి అవకతవకలు లేకుండా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బదిలీ కోసం వచ్చిన దరఖాస్తు వివరాలను నమోదు చేసి పారదర్శకంగా కౌన్సిలింగ్ నిర్వహించి నిబంధనల ప్రకారం బదిలీ ప్రక్రియ చేపట్టాల్సి ఉంటుందని, జిల్లాస్థాయి క్యాడర్ పోస్టుల బదిలీ దరఖాస్తులను కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసే కమిటీ పరిశీలిస్తుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్ ఎదుట బస్ షెల్టర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. త్రాగునీటికీ ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ప్లాస్టిక్ వినియోగం నియంత్రించాలని, ప్లాస్టిక్ బాటిళ్లు వాడకూడదని, స్టీల్ వాటర్ బాటిళ్లు వాడాలని ఆయన తెలిపారు. శానిటేషన్ సిబ్బందికి నెల నెలా వేతనం అందేలా చూడాలన్నారు. అధికారులు, ఉద్యోగుల హెల్త్ ప్రొఫైల్ కొరకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జిల్లా ఉపాధి కల్పన అధికారి కె. శ్రీరామ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారుల నిర్మాణానికి గడువు లోగా భూ సేకరణ పూర్తి చేయాలి...

**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
**ఖమ్మం కలెక్టరేట్ లో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు, కలెక్టర్ అధికారులు..**

**ఖమ్మం/ తల్లాడ జూలై 10 (అక్షరంన్యూస్)**




జాతీయ రహదారుల నిర్మాణానికి గడువు
లోగా భూ సేకరణ పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుంచి రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి జాతీయ రహదారుల భూ సేకరణ పురోగతి పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి
ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.
రీజనల్ రింగ్ రోడ్డు ఎక్స్ ప్రెస్ వే ఉత్తర భాగం, మంచిర్యాల-వరంగల్- ఖమ్మం- విజయవాడ ఎన్.హెచ్ 163జి, ఆర్మూర్ -జగిత్యాల -మంచిర్యాల ఎన్.హెచ్. 63 నిర్మాణాలకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ పురోగతిపై సంబంధిత జిల్లా కలెక్టర్ లు, ఇతర ఉన్నతాధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించి పలు సూచనలు చేశారు. మంచిర్యాల- వరంగల్- ఖమ్మం- విజయవాడ ఎన్.హెచ్. 163 జి జాతీయ రహదారి మన రాష్ట్రంలో దాదాపు 334 కిలోమీటర్ల మేర ఉంటుందని, దీనికి సంబంధించి 1383 హెక్టార్ల భూ సేకరణ చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు 1284 హెక్టార్ల భూమికి అవార్డు పాస్ చేశామని, 415 హెక్టార్ల భూమి జాతీయ రహదారుల అథారిటీకి అప్పగించడం జరిగిందని అధికారులు వివరించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్.హెచ్. 163 జి పరిధిలో పెండింగ్ లో ఉన్న 99 హెక్టార్ల భూ సేకరణ ప్రక్రియ నెల రోజుల వ్యవధిలో పూర్తి చేయాలని అన్నారు. భూ సేకరణ అవార్డు పాస్ చేసి భూ బదలాయింపు జరగని సంబంధిత రైతులు, భూ యాజమాన్యంతో చర్చించి ఆర్బిట్రేషన్ కు వచ్చేలా చూడాలని ఆయన అన్నారు. ఆర్బిట్రేషన్ ప్రక్రియలో జాతీయ రహదారుల అధికారులను భాగస్వామ్యం చేయాలని, గత 6 నెలల కాలంలో సంబంధిత భూ సేకరణ ప్రాంతాల్లో జరిగిన అత్యధిక విలువ లావాదేవీల డాక్యుమెంట్ లు ఆర్బిట్రేషన్ ద్వారా జారీ చేసే అవార్డులతో జత చేయాలని, జూలై నెలాఖరు నాటికి ఆర్బిట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. భూ సేకరణ ప్రక్రియలో కలెక్టర్ లు నేరుగా రైతులతో చర్చించాలని, వారికి జాతీయ రహదారుల అథారిటీ ద్వారా మెరుగైన పరిహారం అందించేందుకు కృషి చేస్తున్నామని భరోసా కల్పించాలని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణంలో కోల్పోతున్న అటవీ శాఖ భూములకు ప్రత్యామ్నాయ భూములు గుర్తించి అఫార్ స్టేషన్ ప్రారంభించాలని, అటవీ శాఖ ద్వారా అవసరమైన అనుమతులు త్వరగా సాధించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, ట్రాఫిక్ ఎక్కువగా వున్న చాలా ప్రాంతాల్లో సర్వీస్ రోడ్లు, అండర్ పాస్ లు ఏర్పాటులేదని, ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ, నాగపూర్-అమరావతి రహదారికి కార్పొరేషన్ పరిధిలో భూములు కోల్పోతున్న వారికి సరైన పరిహారం అందించాలన్నారు. దంసలాపురం నగర ప్రవేశం వద్ద ఎంట్రీ, ఎక్జిట్ పాయింట్లు ఇవ్వాలని, ఇందుకై నేషనల్ హైవే ద్వారా కావాల్సిన భూసేకరణ చేపట్టాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, నాగపూర్-అమరావతి హైవే భూ సేకరణ సమస్యలు పరిష్కరించి, నెల రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. పనులు ఆగిన చోట భూములు కోల్పోతున్న వారితో చర్చించి, పనుల పూర్తికి చర్యలు తీసుకోనున్నట్లు ఆయన అన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, నేషనల్ హైవే పిడి దుర్గాప్రసాద్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మీనన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.ం

# సిరిగుండం వలస ఆదివాసి గుత్తికోయ గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**-ఆదివాసీలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులతో పాటు, ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలను అందించిన దుమ్ముగూడెం పోలీసులు..**



భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/జూలై10/అక్షరం న్యూస్ :

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు దుమ్ముగూడెం మండలంలోని నారాయణరావుపేట గ్రామపంచాయతీలో గల సిరిగుండం ఆదివాసి గుత్తి కోయ గ్రామంలో దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. దుమ్ముగూడెం స్థానిక పి.హెచ్.సి వైద్య సిబ్బంది సహకారంతో సిరిగుండం ఆదివాసి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి,గ్రామస్తులకు ఉచిత వైద్య పరీక్షలు చేసి,మందులను అందించారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ సంక్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన, మారుమూల వర్గాలకు ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలను అందించడమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ కాలంలో వర్షాలు అధికంగా పడి దోమల వలన డెంగీ, మలేరియా వంటి విషపూరిత జ్వరాలు ప్రభలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఏదైనా అత్యవసరమైతే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించి సహాయం పొందాలని తెలిపారు. దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుల చేత గ్రామంలోని చిన్నపిల్లలకు,పెద్దలకు, వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి,అవసరమైన మందులను వారికి ఉచితంగా అందజేశారు. గ్రామంలో నివసిస్తున్న 52 కుటుంబాలకు చెందిన సుమారు 200 మంది ఈ వైద్య శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులను పొందారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన దుమ్ముగూడెం పోలీసులను ఏఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఇన్స్పెక్టర్ అశోక్,దుమ్ముగూడెం పి.హెచ్.సి డాక్టర్ పుల్లారెడ్డి,ఎస్సై గణేష్, ఆర్.ఎస్.ఐ హరీష్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంచినీటి సమస్యల పరిష్కారానికి చర్యలు : మేయర్ లతా ప్రేమ్‌గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 10/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో మంచినీటి సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తున్నామని కార్పొరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్ స్పష్టం చేశారు. ప్రజలకు మంచినీటి సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేస్తున్నట్లు వివరించారు. బుధవారం జలమండలి అధికారులతో కలిసి హిమాయత్ సాగర్ చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా పలు అంశాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. అందులో భాగంగా వాటర్ ఫ్రెషర్ ఫిల్టర్స్ గ్రిడ్ ఏర్పాటు చేసి కార్పోరేషన్ ప్రజలకు నీటి సరఫరా అయ్యేలా చూడాలని అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మణికొండ మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన ఫిల్టర్ గ్రిడ్ ను సైతం ఆమె సందర్శించారు. అధికారులతో చర్చించి సాధ్యమైనంత తొందరలోనే బండ్లగూడ కార్పొరేషన్ లో హిమయసాగర్ నీటిని అందించే విధంగా చర్యలు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. ప్రజలకు త్వరలోనే నీటిని మరింత చేరువ చేస్తానన్నారు. ఈ మేరకు అధికారులతో నిరంతరం చర్చలు జరుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ సిబ్బందికి సామాగ్రి పంపిణీ చేసిన నార్సింగి చైర్మెన్





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 10/ అక్షరం న్యూస్ : నార్సింగి మున్సిపాలిటీలో పారిశుద్ధ్యానికి నిరంతరం శ్రమించే మున్సిపల్ సిబ్బందికి అండగా ఉంటామని మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మున్సిపల్ సిబ్బందికి వైస్ చైర్ పర్సన్ గోపాల విజయ్ బాబుతో కలిసి పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు సబ్బులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మున్సిపల్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ టి.ప్రవీణ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు ఉషారాణి, ప్రవళిక కిరణ్, ఆదిత్య రెడ్డి, అమరేందర్ రెడ్డి, శివారెడ్డి , పతి ప్రవీణ్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాలిక అదృశ్యం : కేసు నమోదు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జూలై 10/అక్ష రంన్యూస్: బాలిక అదృశ్యం కావడంతో తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో బుధవారం కేసు నమో దు అయింది ఎల్లారెడ్డిపట్టణ ఎస్సై బొజ్జ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం మండ ల కేంద్రంలోని మల్కాపూర్ గ్రామానికి చెం దిన కటికల అర్చన (17) మోడల్ స్కూల్ లో చదువుకుంటుంది రుద్రారం గ్రామానికి చెందిన షేర్ల శ్రీను ఆటోలో ప్రతిరోజు ఇంటి నుండి పాఠశాలకు వస్తుంది రోజులాగే బు ధవారం ఉదయం ఆటో డ్రైవర్ బాలికను పాఠశాలలో దింపి సాయంత్రం తిరిగి పాఠ శాలకు వచ్చేసరికి కనిపించలేదు ఆటో డ్రై వర్ వెంటనే ఇట్టి విషయాన్ని బాలిక తండ్రి నారాయణకు తెలుపగా అన్నిచోట్ల వెతికిన ఫలితం లేకపోయింది దీంతో తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## వీఆర్ ఏ నియమకాలు చేపట్టాలని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు వినతి




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 10/ అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 81, 85 ప్రకారం 3797 మంది 61 సంవత్సరాలు పైబడిన విఆర్ఏల వారసులకు త్వరితగతిన నియామక ఉత్తర్వులు అందేలా చొరవ చూపాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను వారు కోరారు. ఈ మేరకు రాజేంద్ర నగర్ నియోకవర్గం విఆఆర్ఏలు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఆర్ఎలను రెగ్యులర్ చేస్తూ కారుణ్య (వారసత్వ) నియామకాల జీవోలు విడుదల చేసిందన్నారు. కాని ఈ జీవోల పైన స్టే ఉన్న కారణంగా నియామక ఉత్తర్వులు ఇవ్వలేదన్నారు. కానీ గత సంవత్సరం నవంబర్ 21 వ తేదీన హైకోర్టు డివిజన్ బెంచ్ ఉత్తర్వుల మేరకు నియామకాలు చేపట్టేలా ఉత్తర్వులు జారీ చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని వివరించారు.

## నార్సింగి మున్సిపాలిటీలో అభివృద్ధికి చొరవ : మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 10/ అక్షరం న్యూస్ :**
నార్సింగి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు చొరవతో పని చేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డులో చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ రూ.50 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ.. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులకు ప్రాధాన్యతను ఇస్తున్నామని వివరించారు. ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు మంచినీరు, రోడ్లు, వీధిదీపాలు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి పనులతో పాటు ఇతర అభివృద్ధి పనులపైన దృష్టి సారించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ కొల్లూరు లక్ష్మీ ప్రవళిక కిరణ్, డిఈ నరసింహ రాజు, గండిపేట మండల అధ్యక్షులు క్యాతం అశోక్ యాదవ్, మాజీ వార్డ్ సభ్యుల వేణు గౌడ్, మహేందర్ గౌడ్, అఖిల్, కళ్యాణ్, లల్లూ తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగి మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.4.29 కోట్ల పనులకు ఆమోదం




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 10/ అక్షరం న్యూస్ : నార్సింగి మున్సిపాలిటీలో ప్రజలకు అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ తెలిపారు. మున్సిపాలిటీలో కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. బుధవారం మున్సిపల్ చైర్మెన్ అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. అభివృద్ధి పనులకు రూ.4.29 కోట్లు ఖర్చు చేయడానికి నిర్ణయించారు. అందులో భాగంగా సీసీ రోడ్డు పనులు రూ.60 లక్షలు, వైకుంఠధామం రూ.20 లక్షలు, కాంపౌండ్ వాల్ పనులు రూ.1.18 కోట్లు, వన మహోత్సవ పనులకు రూ.15 లక్షలు, బోనాల పండుగకు రూ.10 లక్షలు, జంక్షన్ డెవలెప్‌మెంట్‌కు రూ.25 లక్షలు, విద్యుత్ కు రూ.50 లక్షలు, కమ్యూనిటీ హాల్ కు రూ.30 లక్షలు, ఇతర పనులకు రూ.1.01 కోట్లు చొప్పున మొత్తం రూ.4.29 కోట్లు ఖర్చు చేసేందుకు ఆమోదించినట్లు తెలిపారు. ఈ మేరకు కౌన్సిల్ సభ్యులందరూ సహకరిస్తున్నారని చైర్మెన్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేకే జన్మదిన వేడుకలు

## అసలైన తెలంగాణ వాది కేకే



రాజన్నసిరిసిల్ల/గంభీరావుపేట/జులై12(అక్షరం న్యూస్)

గంభీరావుపేట మండల కేంద్రంలో గాంధీ చౌక్ వద్ద మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ మండల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు మరియు బ్రేడ్స్ పంపిణీ చేశారు అనంతరం హమీద్ యువసేన ఆధ్వర్యంలో రక్తదానం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుంచి సిరిసిల్ల నియోజకవర్గ ప్రజలే తన ఊపిరిగా జీవిస్తూ వారి అభివృద్ధి కోసం అనేక పోరాటాలు చేస్తూ గెలుపోటములతో సంబంధం లేకుండా ప్రజలకు అండదండగా ఉంటూ సిరిసిల్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్న కేకే మహేందర్ రెడ్డి కాంగ్రెస్ శ్రేణులు మండల ప్రజల తరఫునుంచి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు వారు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని భగవంతుని ప్రార్థించారు. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డికి క్యాబినెట్ హోదా కలిగిన పదవిని కల్పించి వారికి న్యాయం చేసే బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంతన్న పై ఉందని తెలిపారు రానున్న రోజుల్లో కేటీఆర్ ను ఈ సిరిసిల్ల నియోజకవర్గం నుంచి తరిమికొట్టా లంటే కేకే మహేందర్ రెడ్డికి సముచిత స్థానం కల్పించాల్సిన బాధ్యత కాంగ్రెస్ అధినాయకత్వంపై ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికార ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్శ హనుమాన్లు మాట్లాడుతూ ఎవరెన్ని గాయాలు చేసినా కేక మహేందర్ రెడ్డి మాత్రం అందరికీ సహాయం చేసే గొప్ప వ్యక్తి అని తెలంగాణ మలి దశ ఉద్యమంలో అనేక పోరాటాలు చేసి ముఖ్యంగా నాటి నేరేళ్ల నియోజకవర్గం లో తెలంగాణ వాదాన్ని నాదాన్ని గడపగడపకు తీసుకువెళ్లి తెలంగాణ ఉద్యమాన్ని రగిలించిన అసలు సిసలైన తెలంగాణ వాదిగా అభివర్ణించారు కేసీఆర్ తన సొంత కొడుకు రాజకీయ భవిష్యత్తు కోసం కేకే రాజకీయ జీవితాన్ని నాశనం చేసిన ప్రజల మద్దతుతో ఆయన ముందుకు నడుస్తున్నారని అటువంటి నాయకునికి గెలుపోటములతో సంబంధం ఉండదని ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తున్న కేకే మహేందర్ రెడ్డికి రానున్న రోజుల్లో మంచి పదవి వరించ బోతుందని చెప్పారు ఇట్టి కార్యక్రమంలో రక్తదానం చేసిన వారు మహమ్మద్ హమీద్,చంద్రశేఖర్ గౌడ్,గుడి కాడి కుమార్,అజ్మీర భాస్కర్,బిచ్చల సతీష్ రెడ్డి,మమ్మద్ అన్వర్,దోసెల వంశీ, సందీప్,జోగు బాలకృష్ణ,రాజలింగం,అంబటి నవీన్,బాబు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పాపాగారి రాజు గౌడ్,జిల్లా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గంగి స్వామి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఓయూలో జర్నలిస్టులపై జరిగిన దాడిని ఖండించిన కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి

**అత్యుత్సాహం ప్రదర్శించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి - హెచ్‌యూజే, టీయూడబ్ల్యూజే నేతలు**



రంగారెడ్డి జులై 10 అక్షరం న్యూస్ : ఉస్మానియా యూనివర్సిటీలో విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులను పోలీసులు అమానుషంగా లాక్కెళ్లడం పట్ల తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్టు అధ్యక్షులు శివశంకర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజులు ఘటనపై స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో నిరుద్యోగులు చేస్తున్న ఆందోళనను కవర్ చేసేందుకు వెళ్లిన జీటీవీ ప్రతినిధి శ్రీ చరణ్ పై పోలీసులు అమానుషంగా ప్రవర్తించడం సిగ్గుచేటు అన్నారు. చొక్కా పట్టుకుని లాక్కెళ్లడమే కాకుండా, కెమెరాలను తీయొద్దంటూ బెదిరించడం దారుణమన్నారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ జర్నలిస్టుల పట్ల దాడులకు పాల్పడడం అడప దడప జరుగుతూనే ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఘటనను తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన పోలీసుల పట్ల చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## హీరో రాజ్ తరుణ్ పై నార్సింగి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు

### సినీ హీరో రాజ్‌తరుణ్ కేసులో కీలక మలుపు

**- లావణ్య ఆధారాలు సమర్పించడంతో ఐపీసీ 493 సెక్షన్ కింద కేసు నమోదు చేసిన పోలీసులు**

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 10/ అక్షరం న్యూస్ : సినీ హీరో రాజ్‌తరుణ్ కేసులో కీలక మలుపు చోటుచేసుకుంది. ఇప్పటి వరకు రాజ్‌తరుణ్ పై పెట్టిన కేసుకు సంబంధించి ఆధారాలను సమర్పించడంలో ఆలస్యం కావడంతో పోలీసులు నెమ్మదించారు. బుధవారం లావణ్య ఆధారాలను పోలీసులకు అందించడంతో పోలీసులు రాజ్‌తరుణ్‌పై ఐపీసీ 493 సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. వివరాల ప్రకారం.. రాజ్ తరుణ్ కొన్నాళ్ల క్రితం తనకు అబార్షన్ చేయించాడని లావణ్య ఫిర్యాదులో పేర్కొంది. తాము పదేళ్లుగా కలిసే ఉన్నామనీ.. రెచ్చగొట్టి ఉద్దేశపూర్వకంగా ఆడియోలు రికార్డ్ చేశాడనీ లావణ్య ఆరోపిస్తున్నారు. మాల్వీ మల్హోత్రాతో రాజ్ తరుణ్ విదేశాలకు వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని చెబుతున్నారు. రాజ్ తరుణ్ తనకు 16 అబార్షన్లు చేయించాడని ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. 170 ఫొటోలతో పాటు టెక్నికల్ ఎవిడెన్సులను, మెడికల్ రిపోర్టులను లావణ్య పోలీసులకు అందజేసింది. దీంతో రాజ్ తరుణ్ పై పోలీసులు ఐపీసీ 493 సెక్షన్ తో పాటు ఇతర సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఇదిలావుంటే లావణ్యపై మాల్వీ మల్హోత్రా ఫిలింనగర్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తన సోదరుడిని బెదిరిస్తుందని ఆరోపించారు. మాల్వీ మల్హోత్రా ఫిర్యాదు చేసిన కొద్దిసేపటికే లావణ్య నార్సింగ్ పోలీసులకు మరోసారి ఫిర్యాదు చేసింది.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చే సిన ఎమ్మెల్యే: మదన్ మోహన్

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జూలై 10/అక్ష రం న్యూస్: ఎల్లారెడ్డి మున్సిపల్ కేంద్రంలో ని 1'2'3 వ వార్డ్ లలో సిసి రోడ్డు డ్రైనేజీ ని ర్మాణ పనులకుఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ బుధవారం శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రా ష్ట్ర ఖజానా ఖాళీగా ఉన్న రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత శాఖమంత్రి అధికారులతో మాట్లాడి 25 కోట్ల నిధులను మంజూరు చేయించినట్లు తెలిపారు ఎల్లా రెడ్డి పట్టణ కేంద్రాన్ని అభివృద్ధి చేయడాని కి కృషి చేస్తానని 4 కోట్ల 50 లక్షలతో మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులు జరుగుతు న్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో 2 వ వార్డు కౌన్సిలర్ మహేశ్వరి విద్యాసాగర్ కురుమ సాయిబాబా ప్రశాంత్ గౌడ్ వినోద్ గౌడ్ షేక్ గయాజొద్దీన్ ఉషా గౌడ్ చెన్న ల క్ష్మణ్ సయ్యద్ ఆరిఫ్ సయ్యద్ గఫార్ స ఖావత్ అలి తిరుపతి అజహర్ ఖాద్రి ఇం తియాజ్ మహమ్మద్ షరీఫ్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు కాలనీవాసులు పాల్గొన్నారు



## కోట సమ్మయ్య అకాల మరణంబి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

**పెద్దపల్లి టౌన్ జూలై 10 అక్షరం న్యూస్**



బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గౌడ సంఘం పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు కోట సమ్మయ్య గౌడ్ కన్నుమూశారు కోట సమ్మయ్య గౌడ్ అకాల మరణంతో పెద్దపల్లి పట్టణంలో విషాద ఛాయలు నెలకొన్నాయి ఆయన కుటుంబ సభ్యులు బంధుమిత్రులు శోకసముద్రంలో మునిగిపోయారు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు 32 వార్డు పార్టీ ఇంచార్జ్ ఇటీవల అనారోగ్యానికి గురైన కోట సమ్మయ్య గౌడ్ హైదరాబాదులోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ బుధవారం తుది శ్వాస విడిచారు బిఆర్ఎస్ పార్టీ కోసం అహర్నిశలు పనిచేసిన కోట సమ్మయ్య గౌడ్ అకాల మరణం ఆ పార్టీకి తీరని లోటని పలువురు పేర్కొన్నారు కోట సమ్మయ్య మంచితనానికి మారుపేరని మృదుస్వభావి ఎవరి మనసు బాధ పెట్టకుండా మాట్లాడే వాడని అందరిని ప్రేమగా ఆప్యాయంగా మామ అని పిలిచేవాడు ఆయనతో గడిపిన క్షణాలను తలుచుకుంటూ విచారం వ్యక్తం చేశారు అందరితో ప్రేమగా ఉండే కోట సమ్మయ్య గౌడ్ బిఆర్ఎస్ పార్టీలో సీనియర్ నాయకులుగా కొనసాగుతూనే గత సంవత్సరం సెప్టెంబర్ 7న పెద్దపల్లి పట్టణ గౌడ సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు పట్టణ గౌడ సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన వెంటనే సొసైటీ సభ్యులకు గుర్తింపు కార్డులు వచ్చేలా కృషి చేసిన ఏకైక వ్యక్తి అని గౌడ సంఘం నాయకులు పేర్కొన్నారు అలాగే గౌడ కులం అభివృద్ధి కోసం పరితపించే కోట సమ్మయ్య గౌడ్ అకాల మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు

## మాజీ ఐఏఎస్ ఇంట్లో దొంగతనం కేసును ఛేదించిన పోలీసులు




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 10/ అక్షరం న్యూస్ : రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఇంట్లో జరిగిన దొంగతనం కేసును నార్సింగి పోలీసులు చేధించారు. రాజేంద్రనగర్ లోని డీసీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డిసిపి సీహెచ్ శ్రీనివాస్ వివరాలు వెల్లడించారు బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ గంధంగూడ కృష్ణానగర్ కాలనీ రోడ్ నెంబర్ 8లో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి తన కుటుంబ సభ్యులతో కలిసి ఉంటున్నాడు. ఈనెల మూడో తేదీన ఆయన కుటుంబ సభ్యులతో కలిసి విజయవాడ వెళ్లారు. ఇంటికి తిరిగివచ్చి చూసే సరికి తలుపులు బీరువా విరిగిపోయి ఉండడాని గమనించి దొంగతనం జరిగినట్టు నిర్ధారించుకొని నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తుప్రారంభించారు. మాజీ ఐఏఎస్ అధికారి ఇంట్లో చోరీచేసిన నేరస్తుడిని నార్సింగి పోలీసులు అరెస్ట్ చేశారు. పాత నేరస్తుడు ప్రవీణ్ మాజీ ఐఏఎస్ హరిబాబు ఇంట్లో చోరీ చేసినట్లు దర్యాప్తులో గుర్తించారు. అతనిపై గతంలోనూ పలు దొంగతనాల కసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. సీసీ కెమెరాలను ఆధారంగా గంధంగూడ ప్రాంతానికి చెందిన సి.ప్రవీణ్‌గా గుర్తించారు. అతని వద్ద ఉన్న బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. నిందితుడిని పోలీసులు రిమాండ్‌కి తరలించినట్లు డిసిపి తెలిపారు




## సమస్యలపై నాన్చివేత తగదు

కాంగ్రెస్ సర్కార్ కూడా కాలయాపన కార్యక్రమాలు చేస్తోంది. ఇచ్చిన హామీల విషయంలో నిబద్దత పాటించడం లేదు. చిన్ని చిన్న సమస్యలను కూడా త్వరగా పరిష్కరించాలన్న చొరవ కానరావడం లేదు. విపక్షాలు చేసే ఆరోపణలకు ప్రత్యారోపణలు చేయకుండా కార్యాచరణతో ముందుకు సాగాల్సి ఉంది. విపక్షాలు ఎప్పుడూ బురదజల్లాలనే చూస్తున్నాయి. కేందరంలో ఏమీ సాధించని మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లాంటి వారు కూడా బురదజల్లే ప్రయత్నాల్లో ఉన్నారు. అలా కాకుండా వారు కేంద్రం నుంచి రాష్ట్రపథకాలకు తోడ్పాటును అందిస్తే మంచిదని గుర్తించాలి. ఇకపోతే విచారణలు, దర్యాప్తులు కొనసాగిస్తూనే..ప్రజలకు ఏం చేయాలన్నది కూడా ఆలోచన చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగాల్సి ఉంది. ఓ వైపు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై విచారణ సాగుతోంది. మరోవైపు కాళేశ్వరం,విద్యుత్ కొనుగోళ్ల పైనా విచారణ సాగుతోంది. ఇదే క్రమంలో ఇచ్చిన హామీల కోసం మళ్లీ అప్పులు చేయాల్సి వస్తోంది. కేవలం ఆరు గ్యారెంటీల చుట్టూనే ప్రభుత్వం తిరుగుతోంది. అనేక సమస్యలు ఉన్నాయన్నది ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులను బట్టి చూస్తే తెలుస్తోంది. రైతు రుణమాఫీపై ఇంకా మీనమీషాలు లెక్కిస్తున్నారు. సన్నచిన్నకారు రైతులనే ఎంచుకుని ముందుకు సాగుతామన్న నిర్ణయం అభినందించాల్సిందే. రైతుబంధు కూడా సన్న,చిన్నకారు రైతులకే ఇవ్వడం మంచిది. ఇప్పటికే సకలజనుల సర్వే ఒకటి ఉంది. ఇలాంటి సర్వేలను తీసుకుని గ్రామాల వారీగా నివేదికలు సిద్ధం చేస్తే మంచిది. ఇవన్నీ కూడా మున్ముందు పథకాలు అమలు చేసేందుకు అక్కరకు వస్తాయి. ఇవి ఏ రాష్ట్రానికైనా అవసరమే. గ్రామాల వారీగా డేటా సేకరించి, దానిని కంప్యూటరీకరించాలి. అప్పుడు రేషన్ కార్డుల లెక్క కూడా తెలుస్తుంది. అర్హులకే బియ్యం అందుతు న్నాయా లేదా అన్నది తేలుతుంది. అలాగే ఆరోగ్యశ్రీని పది లక్షలకు పెంచారు. ఇలా కార్పోరేట్ ఆస్పత్రుల కు వృధాగా డబ్బులు తగులబెట్టకుండా ప్రభుత్వం వెంటనే ఆస్పత్రులను బలోపేతం చేయాలి. కనీసం జిల్లాకో సూపర స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మిస్తే ఆరోగ్యశ్రీ కింద వందల కోట్లు వృధాను అరికట్టవచ్చు. అలాగే కిలో రూపాయి బియ్యంపైనా సమగ్ర నివేదిక తెప్పించు కోవాలి. పేదలను మించి బియ్యం సరఫరా అవుతున్నాయి. కిలోకే బియ్యం అన్న పథకాన్ని పునరాలోచన చేయాలి. సమీక్షించాలి. అన్నింటికి మించి జర్నలిస్టులకు వైఎస్ హయాంలో ఇచ్చిన స్థలాలను అందచేయడంలో గత కెసిఆర్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యింది. పదేళ్లుగా కెసిఆర్ జర్నలిస్టులను మోసం చేశారు. ఇప్పుడు రేవంత్ సర్కార్ కూడా అదే బాటలో నడుస్తోంది. మొన్నటి ఎన్నికల్లో జర్నలిస్టులు ఏకపక్షంగా కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకుని రావడంలో తమవంతు కృషి చేశారు. వంద రోజుల్లో అన్ని సమస్యలు పరిష్కరిస్తానని చెప్పిన సిఎం రేవంత రెడ్డి ..ప్రభుత్వం ఏర్పడి ఏడు మాసాలు పూర్తయినా స్థలు అప్పగించడం లేదు. సుప్రీం తీర్పుకే దిక్కు లేకుండా పోతోంది. సుప్రీం ధర్మాసనం తీర్పు ఇచ్చినా ప్రభుత్వాలు ఖాతరు చేయడం లేదు. సిఎంను, మంత్రులను కలిసినా స్పష్టమైన హామీ ఇవ్వకుండా దాటవేత ధోరణి అవలంబిస్తున్నారు. ఇది మంచి పద్దతేనా అని సిఎం రేవంత్ ఆలోచన చేయాలి. మంత్రులు కూడా ఆలోచన చేయాలి. సమస్యను పరిష్కరించడానికి చిన్న ఆదేశం ఇచ్చినా సరిపోయే సమస్యల విషయంలోనూ నాన్చివేత అనుసరిస్తు న్నారు. ఇకపోతే గ్రామాల్లో తండ్రి చనిపోతే.. వారి ఇళ్లను గ్రామపంచాయితీలో తనయులకు మ్యుటేషన్ చేయాలి. ఈ పద్దతి ఎప్పటినుంచో ఉంది. కానీ గత కెసిఆర్ ప్రభుత్వం దీనిని ఎత్తేసింది. ఈ విషయంలో మీట్ ద ప్రెస్ కార్యక్రమంలోనూ ప్రస్తావించినా ఫలితం లేకుండా పోయింది. ఎన్నికల హామీల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలే కాకుండా అనేక సమస్యలను పరిష్కరించాల్సి ఉంది. మాటలతో
ఎంతోకాలం మభ్య పెట్టలేరని కెసిఆర్ విషయంలో రుజువయ్యింది. కెసిఆర్ లాగా కాకుండా యువకుడైన రేవంత్ రెడ్డి మంచి నిర్ణయాలు తీసుకుంటే కలకాలం ప్రజలు గుర్తు పెట్టుకుంటారు. ఇకపోతే రైతుభరోసా పథకాన్ని అమలు చేసేందుకు విధి, విధానాలు రూపొందించాలని నిర్ణయించిన ప్రభుత్వం ఇందుకుగాను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చైర్మన్ గా, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలను సభ్యులుగా కమిటీని ఖరారు చేసింది. ఈ కమిటీ ఈనెల 10వ తేదీ నుంచి .. 23వ తేదీ వరకు ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో పర్యటిస్తోంది. రైతు భరోసా పై ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా జిల్లాల వారీగా సదస్సులను నిర్వహించబోతున్నారు. ఉమ్మడి జిల్లాల వారిగా సదస్సుల్లో అన్ని మండలాల నుంచి వ్యవసాయశాఖ అభిప్రాయాలు సేకరించనున్నారు. రైతులు,రైతు సంఘాల ప్రతినిధులు, ఇతరుల నుంచి అభిప్రాయాలు స్వీకరిస్తారు. ఇప్పటికే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో రైతు సదస్సులు నిర్వహిస్తూ.. అభిప్రాయాలను సేకరించారు. నిజానికి ఈ గ్రామంలో ఎంత భూమి వుందన్నది, అది ఎవరెవరి పేరున ఉందన్నది నివేదికలు ఉన్నాయి. వాటిని కూడా సరిచూడాలి. ఇకపోతే కౌలు రైతులకు సంబంధించి కూడా స్పష్టమైన విధానం తీసుకోవాల్సి ఉంది. అటు రైతులకు, ఇటు కౌలు రైతులకు ఏకకాలంలో రైతుభరోసా చెల్లిచకుండా చూడాలి. ఇకముందు రుణమాఫీలు లేకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలి. అలాగే సమగ్ర పంటల విధానంతో రైతులను ప్రోత్సహించాలి. భూసార పరీక్షలు చేసి, పంటలను నిర్దేశించాలి. పేదలకు ఇళ్లకు సంబంధించి కూడా నిర్దుష్ట విధానాలు అవలంబించాలి. గ్రామాల వారీగా నివేదికలు సిద్ధం చేయాలి. గత కెసిఆర్ ప్రభుత్వం చేసిన అవకతవకలు లేకుండా ముందుగా కార్యాచరణ చేయాలి. అప్పుడే పేదలకు మేలు జరుగుతుంది. ఇచ్చిన హామీలకు అర్థం ఉంటుంది. ఆ మేరకు కాంగ్రెస్‌లో ఉన్న మంత్రులంతా కష్టపడాల్సి ఉంది. ఒక్క సిఎం రేవంత్‌దే బాధ్యత అన్ని విధంగా కాకుండా మంత్రులు, ఎమ్మెల్యేలు ఉమ్మడిగా బాధ్యతలు స్వీకరించాలి. ఎమ్మెల్యేలు కూడా గ్రామాల వారీ నివేదికలు సిద్ధం చేసుకుంటే మరీ మంచిది. దీంతో ఎవరు ఏ పథకానికి అర్హులో తెలుస్తుంది.

## రుణమాఫీ కోసం సర్కార్ కసరత్తు

### నిధుల సమీకరణ కోసం నానా తంటాలు

### మూడు దశల్లో ఇచ్చేలా ప్రణాళికలు

హైదరాబాద్,జూలై 10: రైతు రుణమాఫీ పథకానికి నిధుల కోసం నానా తంటాలు పడుతున్నట్లు తెలుస్తోంది. నిధుల సమీకరణ ప్రస్తు తసమయంలో చాల కష్టమైన పనిగా మారింది. గత కెసిఆర్ ప్రభుత్వం చేసిన అప్పులు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి గుదిబండగా మారింది. ఈ క్రమంలె రుణమాఫీ కష్టమైనా ప్రభుత్వం చిత్తశుద్దితో పనిచేస్తోంది. ఈ క్రమంలో ప్రభుత్వం అనేక మార్గాల్లో కసరత్తు చేస్తోంది. ఆగస్టు 15లోగా రుణమాఫీ పథకాన్ని అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నిధుల సేకరణపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ముఖ్యంగా ప్రతి నెలా తీసుకుంటున్న రుణాలను జాగ్రత్తగా ఖర్చు చేస్తూ, పాత అప్పుల కిస్తీలు కడుతూ ఎంతో కొంత నిధులను ఆదా చేస్తూ వచ్చింది. రాష్ట్ర ఖజానాకు వివిధ మార్గాల ద్వారా వస్తున్న ఆదాయంలోనూ కొంత మిగులుబాటు అయ్యేలా చూస్తోంది. రైతు రుణమాఫీ పథకం అమలుకు ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. అందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటోంది. ముఖ్యంగా నిధుల సేకరణకు రకరకాల ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే పలు మార్గాలను ఆలోచించి పెట్టుకుంది. వీటిపై కసరత్తు చేయాల్సిందిగా ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించింది.

అదేసమయంలో సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి ఢిల్లీ స్థాయిలోనూ ప్రయత్నాలు చేస్తున్నారు. మార్కెట్ నుంచి సేకరించే బడ్జెట్ అప్పులను జూలై, ఆగస్టు నెలల్లో ఎక్కువ మొత్తంలో తీసుకునేందుకు అవకాశం కల్పించాలని కేంద్రాన్ని కోరుతూనే.. భూములను హామీగా పెట్టి తీసుకునే రుణాలను ఎఫ్‌ఆర్‌బీఎం పరిధిలోకి తీసుకోవద్దంటూ విజ్ఞప్తి చేస్తోంది. మరోవైపు నెలవారీగా తీసుకుంటున్న బడ్జెట్ రుణాలను ఖజానాలో జమ చేసి పెడుతోంది. ఇప్పటికే రుణమాఫీ పథకం కోసం రూ.10 వేల కోట్ల వరకు ఖజానాలో నిల్వ చేసినట్లు సమాచారం. వాస్తవానికి రుణమాఫీ కోసం రూ.31 వేల కోట్లు అవసరమవుతాయని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఇది ప్రాథమికంగా అంచనా వేసిన మొత్తం. పథకాన్ని పూర్తిగా అమలు చేసేనాటికి నిధుల మొత్తం తగ్గవచ్చన్న అభిప్రాయాలున్నాయి. ఏదేమైనాఈ ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం ఏప్రిల్‌లో రూ.4000 కోట్లు, మేలో 4000 కోట్లు, జూన్‌లో 5000 కోట్ల చొప్పున మార్కెట్ రుణాలను సేకరించింది. జూలై, ఆగస్టు నెలల్లో తీసుకునే మార్కెట్ రుణాల్లో కొన్ని నిధులను రుణమాఫీ పథకానికి మళ్లించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జూలైలో రూ.6,500 కోట్లు, ఆగస్టులో రూ.5000 కోట్ల మేర రుణం తీసుకోవాలని ముందస్తు ప్రణాళికను నిర్దేశిరచుకుంది. ఆ 11,500 కోట్లలో ప్రభుత్వ వ్యయాలు, పాత అప్పుల కిస్తీలు పోను ఎంతో కొంత ఆదా చేయనుంది. ఈ రెండు నెలల రుణాల్లో ఇప్పటికే రూ.2000 కోట్లు తీసుకున్నందున మిగతా రూ.9,500 కోట్లలో ఒకేసారి ఎక్కువ మొత్తాన్ని తీసుకోవడానికి అనుమతి ఇవ్వాలంటూ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తోంది. ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి ఢిల్లీ వెళ్లి ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిశారు. కేంద్రం అనుమతించి, ఒకేసారి పెద్ద మొత్తంలో రుణం తీసుకుంటే ఎక్కువ భాగాన్ని రుణమాఫీ పథకానికి మళ్లించాలని సర్కారు యోచిస్తోంది. రుణమాఫీ పథకంతో పాటు ఇతర వ్యయాల కోసం ప్రభుత్వం పలు రకాలుగా నిధుల సేకరణ ప్రయత్నాలు చేస్తోంది. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ భూములను ప్రైవేటు బ్యాంకుల వద్ద హామీగా పెట్టి రుణాలు తీసుకోవడంపై కసరత్తు చేస్తోంది. కానీ, ఇలాంటి రుణాలపై కొన్ని సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ రుణాలను కూడా ఎఫ్‌ఆర్‌బీఎం పరిధిలోనే లెక్కిస్తామంటూ కేంద్ర ప్రభుత్వం భీష్మిస్తే ఇబ్బంది తప్పదన్న అభిప్రాయాలున్నాయి. ఇలాంటి రుణాలను ఎఫ్‌ఆర్‌బీఎం పరిధిలోకి తీసుకోవద్దంటూ సీఎం, డిప్యూటీ సీఎంలు ప్రధాని, ఆర్థిక మంత్రిని కోరారు. దీనికి కేంద్రం ఆమోదం తెలపాల్సి ఉంది. మరోవైపు పరిశ్రమలకు కేటాయించిన భూములను వాణిజ్య, నివాస అవసరాల కోసం మార్పిడి చేయాలన్న ఆలోచన కూడా ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో చాలా భూములను పారిశ్రామిక యూనిట్లకు కేటాయించారు. కానీ, కొన్నింటిలో ఎలాంటి యూనిట్లు ఏర్పాటు కాలేదని, ఆర్థిక, పారిశ్రామిక ఉత్పత్తి కార్యకలాపాలను ప్రారంభించలేదని ప్రభుత్వం గుర్తించింది. అలాంటి భూములను నివాసయోగ్య స్థలాలుగా మార్చి, విక్రయించే ఆలోచన చేస్తోంది. ఇలా వచ్చే నిధులను రుణమాఫీ పథకానికి మళ్లించడంతో పాటు రైతు భరోసా, రైతు బీమా వంటి పథకాలకు వినియోగించాలన్న ఆలోచనలో ఉంది.
అందుకే రుణమాఫీని 3 దశలుగా అమలు చేయాలని యోచిస్తోంది. ముందుగా రూ.లక్ష లోపు రుణాలను, తర్వాత రూ.లక్షన్నర లోపు, అనంతరం రూ.2 లక్షల లోపు పంట రుణాలను మాఫీ చేయాలని భావిస్తోంది. ఇదంతా కొన్ని రోజుల తేడాతో సాగే ప్రక్రియ అయినందున.. ఒకేసారి రుణమాఫీ పథకాన్ని వర్తింపజేశామని చెప్పనుంది.

# వికారాబాద్ కలెక్టరేట్ ముందుజిల్లా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు సత్యాగ్రహం

- 6 గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేసిన రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ బూనేటి
- ఎద్దు ఏడ్చిన ఎవుసం,రైతు ఏడ్చిన రాజ్యం బాగు పడినట్లు చరిత్రలో లేదు- బిజెపి జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి



వికారాబాద్, జులై 10,(అక్షరం న్యూస్ )

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు శ్రీ మారుతి కిరణ్ బూనేటి గారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బుధవారం వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద బిజెపి వికారాబాద్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు సంజీవరెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు సత్యాగ్రహం కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని ర్యాలీగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ కలెక్టరేట్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. రైతు సత్యాగ్రహంలో బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ ,కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ బూనేటి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నట్లయితే రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రైతు రుణమాఫీని ఏకకాలంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఖరీఫ్, రబ్బి ఫసల్ కలిపి రైతు భరోసా కింద రూ. 15000 ఇవ్వాలన్నారు. కౌలు రైతులకు రూ.15000 ఇవ్వాలని కోరారు. వ్యవసాయ కూలీలకు రూపాయలు పన్నెండు వేలు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ భీమా పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసి రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని సూచించారు. కమిటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రైతులకు రైతు భరోసాను వెంటనే అమలు చేయాలని కోరూతు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్య నాయక్ కు మెమోరాండం సమర్పించారు బిజెపి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి మాట్లాడుతూ..ఎద్దు ఏడ్చిన ఎవుసం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడ్డట్టు చరిత్రలో లేదు.రైతులకు న్యాయం చేయలేని, చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోవాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలోలి జిల్లాకిసాన్ మోర్చా నాయకులు జనార్దన్ రెడ్డి,వెంకటేష్ హరికృష్ణ యాదవ్, కేశవులు, కిసాన్ మోర్చా నాయకులు పాల్గొనడం జరిగింది

# విద్యార్థులకు స్కూల్ బ్యాగులు వితరణ



ఓదెల/ పెద్దపల్లి జులై 10(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని హరిపురం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో యాసము సాగర్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ స్కూల్ బ్యాగులు అందించారు ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందించడం చాలా సంతోషంగా ఉందని ఎందుకంటే చిన్నప్పుడు మేము పిండి బస్తాల సంచులు తో స్కూల్ బ్యాగులు గుర్తించుకోని పాఠశాలకు వెళ్లే వాళ్ళమని అలాంటి పరిస్థితులు పోవాలంటే ప్రతి ఒక్కరికి స్కూల్ బ్యాగులు అంది అందించాలని ఒక ఆలోచన రావడం అదేవిధంగా దాన్ని అమలు చేయడం చాలా సంతోషకరమని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేందర్ రెడ్డి రా రోజుల శివకుమార్ కాసారం మహేష్ గడ్డం గణేష్ బన్నీ గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలి..




**ఏం బాల నరసింహా, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు .**

నాగర్ కర్నూల్ జూలై 10 (అక్షరం న్యూస్)

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల్ నర్సింహ డిమాండ్ చేశారు బుధవారం జిల్లా కేంద్రంలో ని సిపిఐ జిల్లా పార్టీ కార్యాలయం కామ్రేడ్ లక్ష్మణాచారి భవనం లో సిపిఐ జిల్లా సమితి సమావేశం జిల్లా సమితి సభ్యులు ఎస్ శంకర్ గౌడ్ అధ్యక్షతన జరిగింది ఈ సమయంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి, మహిళలకు సబ్సిడీ ద్వారా ఉచితంగా సిలిండర్ పంపిణీ చేయాలి,నిరుపేదలకు డబుల్ బెడ్లు ఇవ్వాలి,విద్యార్థులకు కేజీ టు పీజీ నిర్బంధ ఉచిత విద్య అమలు చేయాలి, కామన్ విద్యా విధానాన్ని అమలు చేయాలని, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయాలి, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించాలి, నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ లో నిర్మాణం చేపట్టాలని మహిళలకు మహిళలకు 2వేలు అకౌంట్లో జమ చేయాలి, ఆరోగ్యారెంటీలను అమలు చేయాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమానికి రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ ఆనంద్ జీ. కే, కేశవులు గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు టి నరసింహ. ఈర్ల చంద్రమౌళి. పి,విజయుడు, జిల్లా సమితి సభ్యులు, తుమ్మల శివుడు, పి, కృష్ణ జి, మారేడు,శివ శంకర్, లక్ష్మీపతి, కుత్బుద్దీన్ . వి, రవీందర్, ఎండి కాజా, మహిళా సమైఖ్య జిల్లా అధ్యక్షురాలు కే వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు,

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

- శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు
- అశ్విని హాస్పిటల్ లో రోగులకు పండ్ల పంపిణీ
- ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్ లో కేక్ కటింగ్ కార్యక్రమం



రాజన్న సిరిసిల్ల జిల్లా / ఎల్లారెడ్డిపేట/అక్షరం న్యూస్ / జూలై 10

సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఎల్లారెడ్డిపేట మండలంలో బుధవారం ఘనంగా జరిగాయి, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఆలయ ప్రధాన అర్చకులు గుండయ్య శర్మ ఆధ్వర్యంలో కేకే మహేందర్ రెడ్డి అతని కుటుంబ సభ్యుల పేరిట అర్చన హారతి ప్రత్యేక పూజలు నిర్వహించారు , అనంతరం ఎల్లారెడ్డిపేట పాత బస్టాండులో కేకే మహేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ దొమ్మాటి నరసయ్య కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ,కట్ చేసిన కేక్ ను కార్యకర్తలకు మంచి పెట్టారు, అనంతరం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అశ్విని హాస్పిటల్ లో కేకే మహేందర్రెడ్డి జన్మదినం పురస్కరించు కొని బ్రెడ్లు , పండ్లు పంపించేశారు

ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ దొమ్మాటి నరసయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి లు మాట్లాడుతూ కేకే మహేందర్రెడ్డి అష్ట ఐశ్వర్యాలతో నిండు నూరేళ్లు మరెన్నో జన్మ దినోత్సవాలు జరుపుకోవాలని నియోజకవర్గం ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు,

ఈ జన్మదిన వేడుకలలో మాజీ జెడ్పిటిసి సభ్యులు ఏలూరి రాజయ్య , జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు చేపూరి రాజేశం గుప్తా , షేక్ గౌస్ బాయి, పందిళ్ళ లింగం గౌడు, మేడిపల్లి దేవానందం, కొండాపురం శ్రీ నివాస్ రెడ్డి , షేక్ సాహెబ్ , పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రపు రాములు , గంట బుచ్చాగౌడ్ , బండారి బాల్ రెడ్డి , సూడిది రాజేందర్ బానోతు రాజు నాయక్ రఫీక్ , రవి , గుండాడి రామ్ రెడ్డి , గంట కార్తీ గౌడ్, మెండే శ్రీనివాస్ యాదవ్ , దండు శ్రీనివాస్ ముదిరాజ్ , శెట్టి పెల్లి గోపాల్, బాలయ్య , గంట అంజాగౌడు , గంట దేవయ్య , గంట వెంకటేష్ గౌడ్ , ఆర్ఎంపి వైద్యులు చేట్కూరి బాలా గౌడ్ , కదిరే బాలకృష్ణ గౌడ్ , కదిరే శ్రీనివాస్ గౌడ్ , అగ్రహారం కిషన్ , పొన్నాల మల్లారెడ్డి , కంచర్ల దేవయ్య , అంతేర్పుల గోపాల్, గ్రామ శాఖ అధ్యక్షులు సత్యనారాయణ , పొన్నాల తిరుపతిరెడ్డి, సిరిపురం మహేందర్ , దొమ్మాటి రాజు , కిష్టారెడ్డి, సత్యనారాయణ , తదితరులు పాల్గొన్నారు,

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు

- పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు
- వైద్యుల సూచనల పాటించాలి.
- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు.



పెద్దపల్లి రూరల్, జూలై 10 అక్షరం న్యూస్

సీజనల్ వ్యాధులు నియంత్రణకు తగిన చర్యలు తీసుకుంటున్నామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేట గ్రామస్థులు గ్రామాల్లో జ్వరాలు ప్రబాలుతున్నాయని మంగళవారం ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా స్పందించి వైద్య, పీఆర్ అధికారులతో కలిసి బుధవారం గ్రామాన్ని సందర్శించారు. ప్రజలకు విష జ్వరాలు రావడానికి గల కారణాలను అడిగి తెలుసుకుని వైద్యులతో మాట్లాడి నియంత్రణకు తగిన చర్యలు వెంటనే తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో వార్డుల్లో పర్యటించి జ్వరపీడితులను పరామర్శించి ధైర్యం చెప్పారు. పరిసరాలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా రోగాలు దూరమవుతాయని తెలిపారు. ప్రజలు డాక్టర్ల సూచనలు పాటించాలని, ఇంటి పరిసరాలలో వృధా, వర్షం నీరు నిలువ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల నియంత్రణలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. పంచాయితీ అధికారులు పారిశుధ్యం, తాగునీటి క్లోరినేషన్ పై దృష్టిసారించాలని ఆదేశించారు. వ్యాధులు సోకినట్లు అనుమానితులుంటే వెంటనే ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది ప్రజలకు ఎల్లపుడూ అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే విజయరమణ రావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపిఓ సుదర్శన్, నూగిల్ల మల్లయ్య, సందనవేన రాజేందర్, మాజీ జడ్పీటిసి బండారి రాంమూర్తి, బూతగడ్డ సంపత్, కట్కూరి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్, నాయకులు కొమ్ము అభిలాష్, దొడ్డుపల్లి జగదీష్, కరుణాకర్, పోసాని మల్లేష్, సాగర్, శరత్ గజ్జెల కనకయ్య, మాజీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైద్య అధికారులు, అశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటికరణను ఆపాలి...

- బొగ్గు బ్లాకుల వేలం వేయడాన్ని నిలుపుదల చేయాలి...
- కార్మికులందరికి కనీస వేతనం రు. 26 వేలు ఇవ్వాలి...
- కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి...
- గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలి...
- కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలి...
- హమాలీ, ట్రాన్స్ పోర్ట్ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి...
- పశుమిత్రలనుకార్మికులుగా గుర్తించాలి, పనికి తగ్గ పారితోషికం ఇవ్వాలి...
- కేంద్రప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి...
- సీఐటీయూ డిమాండ్...




మహబూబాబాద్ /గార్ల /జులై 10/అక్షరం న్యూస్...

సంఘటీత,అసంఘటీత రంగ కార్మికుల సమస్యలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని, నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ రంగాలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు రంగాలను ప్రోత్సహిస్తూ, కార్పొరేట్ శక్తులకు అండగా నిలుస్తున్నాయని సీఐటీయూ మహబూబాబాద్ జిల్లా నాయకురాలు చింత మౌనిక అన్నారు.

సంఘటిత,అసంఘటిత రంగాలలో పని చేస్తున్న కార్మికుల సమస్యల ను పరిష్కరించాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కార్మికులకు26 వేల రూపాయల వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు అధ్వర్యంలో కార్మికుల డిమాండ్స్ డే సందర్భంగా మహబూబాబాద్ జిల్లా గార్ల మండల కేంద్రంలోని స్దానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ధర్నానుద్దేశించి సిఐటియు జిల్లా నాయకురాలు చింత మౌనిక మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, స్కీం వర్కర్లను ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు .నూతన ఆర్థిక విధానాల అమలులో సంఘటీత రంగం నిర్వీర్యం అయి వ్యవసాయ రంగం సంక్షోభంలో పడిందన్నారు. అసంఘటీత రంగానికి సరైన ఉద్యోగ భద్రత లేదని, ఉపాధి అవకాశాలు కూడా అంతంత మాత్రంగానే ఉన్నాయన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను మరింతగా పెట్టుబడిదారులకు కట్టబెట్టారని, 44కార్మిక చట్టాలను సవరణ చేసి పెట్టుబడిదారులకు అనుకూలంగా రూపొందించారన్నారు. కేంద్రంలో బీజేపీ మూడవ సారి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రైవేటికరణ విధానాలను వేగం చేస్తుందన్నారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా శ్రమదోపిడీకి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీజేపీ బాటలోనే పయనిస్తూ, కార్మిక వ్యతిరేక విధానాలనే అవలంభిస్తుందని అన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని స్థానిక తహసీల్దార్ రవీందర్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి జిల్లా నాయకులు నీలాదేవి, పిఎన్ఎం జిల్లా నాయకులు నాగేంద్ర,పవన్ కుమార్, మహిళా సంఘం నాయకురాలు మల్లెల నాగమణి, తాళ్లపల్లి రమ, అనిత, వీరలక్ష్మి, భద్రమ్మ, భారతి, కోటమ్మ, సైదులు, మాదారు, రమేష్ ప్రవీణ్, గ్రామపంచాయతీ కార్మికులు, హమాలీ కార్మికులు, ఐకెపి వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ జూలై 10(అక్షరం న్యూస్)

నాగర్ కర్నూల్ మున్సిపల్ కార్యాలయాన్ని బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అకస్మికంగా తనిఖీ చేశారు మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన సేవా కేంద్రాన్ని సందర్శించారు. ప్రజల నుంచి సేకరిస్తున్న వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల నుంచి దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు పథకం లబ్ధి చేకూరని వారి కోసం, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రంలో లబ్ధిదారుల నుంచి గృహ జ్యోతి (200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్), 500 గ్యాస్ కనెక్షన్ పథకం కోసం అవసరమైన సరైన ధృవ పత్రాలతో పాటు ఇంతకు ముందు దరఖాస్తు చేసుకున్న రశీదులు పరిశీలించి లబ్ధిదారుల ప్రభుత్వం అందించే లద్ధి చేకూరేలా అవకాశాలు కల్పించాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. కలెక్టర్ మున్సిపల్ చైర్మన్ కమిషనర్లతో సమావేశమై మున్సిపల్ కార్యాలయ వివరాలను అడిగి తెలుసుకున్నారు. తొలిసారి మున్సిపల్ కమిషనర్ కార్యాలయానికి వచ్చిన కలెక్టర్ ను మున్సిపల్ చైర్మన్ కల్పనా భాస్కర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబులు శాలువాతో సత్కరించారు.

## మాట తప్పని నైజము మడమ తిప్పని వ్యక్తిత్వం కలవాడు కేకే..

**ఘనంగా కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు**



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -10(అక్షరం న్యూస్ )

తెలంగాణ ఉద్యమ నేత జన నేత మృధుస్వభావి దర్శినికా ప్రజా సేవకుడు

మాట తప్పని నైజ%శీ% , మడమ తిప్పని వ్యక్తిత్వం కలిగినా వాడు కేకే మహేందర్ రెడ్డి అని ముస్తాబాద్ కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. కేకే 64వ పుట్టినరోజు సందర్బంగా ముస్తాబాద్ మండల కేంద్రం లో ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక మంగళ గడ్డ విరాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ శ్రేణులు అందరూ కలిసి కేకే చిత్ర పటం ముందు భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప నాయకుడు కేకే మహేందర్ రెడ్డి అని,అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం కేకే మహేందర్ రెడ్డిని మోసం చేసిందని పేర్కొన్నారు మోసపోయినప్పటికీ కూడా ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ ప్రజల మనిషిగా గుర్తింపు పొందారని అన్నారు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని, అలాగే తన సేవలను సిరిసిల్ల నియోజకవర్గ ప్రజలకు అందించాలని వారు ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో రాష్ట్రాన్ని కూడా సేవ చేసే అవకాశాన్ని ఆ భగవంతుడు వారికి కల్పించాలని ఆకాంక్షించారు. సిరిసిల్ల నియోజకవర్గం తరఫున కేకే మహేందర్ రెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గుండం నర్సయ్య, మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్,జిల్లా నాయకులు పెద్దిగారి శ్రీనివాస్ , వుచ్చిడి బాల్ రెడ్డి , వెలుముల రాంరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజన్ రావు,ఎస్సీ సెల్ తలారి నరసయ్య, బీసీ నాయకులు ఆగుల్ల రాజేశం, శీల ప్రశాంత్, దీటి నర్సింలు , ముచ్చర్ల శ్రీనివాస్ , బొందుగుల దేవి రెడ్డి, మాజీ కోఆప్షన్ మమ్మద్ షాదుల్, యూత్ అధ్యక్షుడు రంజాన్ నరేష్, ఎన్ఎస్ యు ఐ అధ్యక్షులు మిడిదొడ్డి భాను, యారేటి కరుణాకర్, జగ్గ నరేష్, తాళ్ల విజయ్, కొప్పు రమేష్, ఆలయ చైర్మన్ ఎలుసాని దేవయ్య, బాలసాని శ్రీనివాస్, మామిండ్ల ఆంజనేయులు, కొండాపూర్ గంత రాజు,చిప్పలపల్లి రాజలింగం, వెంకట్రావు పల్లి రాజిరెడ్డి,గూడెం రమేష్, మద్దికుంట కొండయ్య, పోతారం నవీన్ ,సోషల్ మీడియా వంశీ, వడ్ల కొండ భరత్, నవీన్ నయీమ్, సద్ది మధు,మచ్చ కొండయ్య, నల్ల బుచ్చయ్య,వేణు తదితరులు పాల్గొన్నారు..

## కేకే మహేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అసంబ్లీ కో కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -10(అక్షరం న్యూస్ )

కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి పుట్టినరోజు ను పురస్కరించుకొని రాష్ట్ర అసంబ్లీ కో కన్వీనర్, కనమేని చక్రధర్ రెడ్డి హైదరాబాద్‌లోని కేకే మహేందర్ రెడ్డి స్వగృహంకు వెళ్లి శాలువాతో సన్మానించి పూల బొకే అంద జేసీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ . ఏ పదవిలో ఉన్నా లేకున్నా ప్రజాసేవను, ప్రజాస్వామ్య విలువలను మరువని వ్యక్తి కేకే అని, వారు సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండి సుదీర్ఘ కాలం రాజకీయల్లోనే ఉండాలని, ప్రజాసేవ చేయాలని చక్రధర్ రెడ్డి ఆకాంక్షించారు

## అగ్రహారం అంజన్న దేవాలయంలో హుండీ లెక్కింపు....!

**3 లక్షల 83 వేల 477 రూపాయల ఆదాయం సమకూరినట్లు ప్రకటన.**



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై - 10 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం అగ్రహారం శ్రీ జోడి హనుమాన్ దేవాలయం లో బుధవారం రోజున హుండీ లెక్కింపు చేశారు. ఇట్టి హుండీ లెక్కింపులో 3,83,477 రూపాయలు ఆదాయం సమకూరినట్టు ఆలయ అధికారులు తెలిపారు. ఇట్టి లెక్కింపు పర్యవేక్షణ నిమిత్తం పి.సత్యనారాయణ పరిశీలకులు దేవాదాయ శాఖ కరీంనగర్, ఆలయ వ్యవస్థాపక వంశీయ ధర్మకర్త గౌరీశెట్టి మహేందర్, ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎండపల్లి మారుతి, ఆలయ సిబ్బంది, సత్య సాయి సేవాసమితి (సిరిసిల్ల శాఖ) పాల్గొన్నారు..

## గార్ల పెద్ద చెరువు కబ్జా దారులపై చర్యలు తీసుకోవాలి...

- ప్రజా పాలన దరఖాస్తులలో తప్పుల సవరణకు ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలి...
- ప్రజా పాలన దరఖాస్తుల నమోదులో తప్పుల తడకలు...
- ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరుగుతు అవస్థలు పడుతున్న లబ్దిదారులు...
- యలమంచిలి వేంకటేశ్వరరావు బీజేపీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు...



మహబూబాబాద్ /గార్ల /జులై 10/అక్షరం న్యూస్...

గార్ల మండల రైతాంగానికి, ప్రజలకు సాగు, తాగు నీరందించే గార్ల పెద్దచెరువు ను కబ్జా చేసిన ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని, ప్రజా పాలన లో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలలో భాగంగా విద్యుత్, గ్యాస్ సబ్సిడీ ల కొరకు దరఖాస్తు లు చేసుకున్న లబ్దిదారులకు అధికారుల తప్పిదాల మూలంగా సబ్సిడీ కోల్పోయే ప్రమాదం ఉందని తక్షణమే ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలని బీజేపీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు యలమంచిలి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు .గత మూడు నెలల క్రితం ప్రజా పాలన దరఖాస్తులలో జరిగిన తప్పిదాలను సవరించాలని కోరారు.గత మూడు నెలల క్రితం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ప్రజా పాలనలో ఉచిత విద్యుత్, పెన్షన్, గ్యాస్, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు బరోసా మొదలగు వాటికి అర్హులు దరఖాస్తూ చేసుకోవటం జరిగింది,కాని అట్టి దరఖాస్తుల వివరాల నమోదు కార్యక్రమాన్ని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేటు సంస్థలకు ఇవ్వటం వల్లన వారు లబ్ది దారుల వివరాలను తప్పులు తడకలుగా నమోదు చేయటం జరిగిందని అన్నారు. అనేక మంది పెద ప్రజలకు, లబ్ది దారులు ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ రాక ,నానా ఇబ్బందులూ పడుతున్నారని,ఇట్టి విషయమై గార్ల మండల ఎంపీఓ రజిని దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.గార్ల పెద్ద చెరువు కబ్జా దారులపై చర్యలు తీసుకోవాలని గార్ల మండల తహసీల్దార్ రవీందర్ను కోరారు. గార్ల పెద్ద చెరువు గత కోంత కాలంగా కబ్జకు గూరౌతున్న అధికారులు ఎందుకు పట్టించుకోవటం లేదో అర్థం కావడం లేదని అన్నారు.వెంటనే చెరువు కబ్జా దారుల పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ను కోరారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా మహిళ మోర్చ అధ్యక్షురాలు గుండెబోయిన నాగమణి, గార్ల మండల అధ్యక్షులు జంపాల శ్రీను,కార్యదర్శి దేవా,ఆజ్మీర రాము తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో కోతుల బెడద

- ముస్తాబాద్ మండల వ్యాప్తంగా పెరిగిన కోతులు..
- గుంపులుగా సంచారం, వీధుల్లో తిష్ఠ
- ఇళ్లల్లోకి చొరబాటు.. భయపడుతున్న పిల్లలు, మహిళలు
- పట్టించుకోని అధికారులు







రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -10(అక్షరం న్యూస్ )

వనం వదిలి జనంలోకి వచ్చాయి . ఇల్లు పీకి పందిరేస్తున్నాయ్ కోతులు

ఏ గ్రామంలో చూసినా కోతులు గుంపులు గుంపులుగా తిరుగుతూ జనాలపై దాడి చేస్తున్నాయి. ఇళ్లు, దుకాణాల్లో తినుబండారాలు, వస్తువులను ఎత్తుకెళ్తున్నాయి. కూరగాయలు, పండ్ల చెట్లను ధ్వంసం చేస్తున్నాయి. కోతుల భయంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇళ్లలోని ఆహార పదార్థాలు వస్తువులు చిందర వందర చేస్తున్నాయి. కిరాణ షాపులు, పండ్ల దుకాణాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. షాపులోని వస్తువులకు రక్షణగా జాలీలను ఏర్పాటు చేసుకుంటున్నారు. కోతుల బెడదతో పెంకుటిళ్లు, రేకుల ఇళ్లు ధ్వంసమవుతున్నాయి. గుంపులుగుంపులుగా తిరుగుతుండటంతో వీధిలోకి వెళ్లే మాట అటుంచితే.. ఇళ్లలోనూ తలుపులు వేసుకుని ఉండాల్సి వస్తోంది.ఆరు బయట ఎండబెట్టిన పప్పు దినుసులు, ఇతర ఆహార పదార్థాలనూ కోతులు వదలడం లేదు. ఇళ్లలో ఉన్న మామిడి, జామ, బొప్పాయి, ఇతర పండ్ల చెట్లు, కూరగాయల చెట్లను, పంటలనూ కోతులు వదలకుండా ధ్వంసం చేస్తున్నాయి ఇళ్లలో చొరబడి వీరంగం సృష్టిస్తున్న కోతులను తరిమే ప్రయత్నంలో ఎదురు తిరిగి దాడి చేసి గాయపరుస్తున్నాయి. చాలా మంది కోతుల దాడిలో గాయపడి ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. పోతుగల్ పీహెచ్‌సీలో , జూన్ నెలలో 11 మంది కోతుల దాడిలో గాయపడి చికిత్స పొందినట్లు వైద్యులు తెలిపారు. కోతుల నియంత్రణకు అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. కోతులను బందించి అటవీ ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేస్తున్నారు.

## కాంగ్రెస్ అసత్య ప్రచారం మానుకోవాలి

**ముస్తాబాద్ బీఆర్ఎస్ నాయకులు**

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -10(అక్షరం న్యూస్ )

కాంగ్రెస్ అసత్య ప్రచారం మానుకోవాలని ముస్తాబాద్ బీ ఆర్ ఎస్ నాయకులు మండిపడ్డారు బుధవారం ముస్తాబాద్ మండలంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల శాఖ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం ఏర్పటు చేశారురెండు వరుసల రహదారి “ముస్తాబాద్ నుండి దుబ్బాక మండలం రాజక్కపేట వరకు

తేదీ 7 -8-2023”నాడు అగ్రిమెంట్ అయిందని - తేదీ 11-12-2023 అగ్రిమెంట్ అర్జున్ - కన్స్ట్రక్షన్ కు రు.14 కోట్ల తో మంజూరుకాబడిన రహదారి నిర్మాణంకోసం బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు , మంజూరు చేసారని,.కానీ కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రహదారి నిర్మాణం రద్దు చేసింది అని తెలిపారు తేదీ. 24-2-2024 రోజున టెండర్ రద్దు చేసారని, అభివృద్ధి పథకాలు, సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పాటించిన కేటీఆర్ పై కాంగ్రెస్ నేతలు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు కేటీఆర్ పై ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు అర్ధరహిత ఆరోపణలు మానుకావాలని హితవు పలికారు.రహదారికి సంబంధించిన

అప్పటి అన్ని జీవోలను పాత్రికేయులకు అందచేశామన్నారు.ఇప్పటికైనా ముస్తాబాద్ కాంగ్రెస్ నాయకత్వం, ఈ ప్రాంత ప్రజల చిరకాలవాంఛ అయిన రహదారి ని కాంగ్రెస్ ప్రభుత్వంతో మాట్లాడి మళ్లీ మంజూరు చేయించాలని బీఆర్ఎస్ పార్టీ మండల నాయకుల పక్షన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొంపల్లి సురేందర్ రావు , పట్టణ అధ్యక్షుడు ఎద్దండి నరసింహారెడ్డి , బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చెవుల మల్లేశం , మెంగని మనోహర్ ,మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య , మండల యూత్ అధ్యక్షుడు శీలం స్వామి బీ ఆర్ ఎస్వి మండల యూత్ అధ్యక్షుడు యండి నవాజ్, బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు కోడె శ్రీనివాస్ ,కంచం నర్సింలు జాల భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు



# ప్రకృతిని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిది....!

- వన మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్.
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

రాజన్న సిరిసిల్ల /వేములవాడ,జులై10(అక్షరం న్యూస్):

ప్రకృతిని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు..బుధవారం వేములవాడ పట్టణంలో బాలానగర్ లో వేములవాడ మున్సిపల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు... మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి,వైస్ చైర్మన్ బింగి మహేష్,కౌన్సిలర్లతో, ప్రజాప్రతినిధులతో కలసి మొక్కలు నాటారు..వారు మాట్లాడుతూమనం చెట్ల యొక్క ప్రాముఖ్యతను చిన్ననాటి నుంచి పాఠ్యపుస్తకాల్లో చదువుకున్నాం...ఇప్పుడు ఉన్నా పరిస్థితుల్లో అంతరించిపోతున్న అడవులను కాపాడే బాధ్యత ప్రతీ ఒక్కరి పై ఉంది...చెట్లను పెంచడం వలన స్వచ్ఛమైన గాలి లభిస్తుంది..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వనమహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగ్యస్వామ్యం కావాలి.రాష్ట్ర ప్రభుత్వం అటవీ సంపదను కాపాడుకోవడానికి చర్యలు తీసుకుంటుంది...



రానున్న రోజుల్లో నీడను ఇచ్చే చెట్లతో పాటు,వన్యప్రాణులకు పండ్లు ఫలాలు ఇచ్చే చెట్లను పెంచుతాం..స్వచ్ఛమైన గాలిని పీల్చడం వలన అనారోగ్యం బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారు..

వన మహోత్సవంలో నాటిన మొక్కలను కాపాడే బాధ్యత మన అందరిదీ...వేములవాడ పట్టణంలో ప్రతి కాలనిలో పచ్చదనంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేల మొక్కలు,పులా చెట్లను నాటాలి..

ప్రతి ఒక్క పౌరుడు బాధ్యతగా మొక్కలు నాటి వాటి సంరక్షణ చేపట్టాలి..

## బోనాల మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్...!





రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై - 10 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో తూర్పువాడ మున్నూరు కాపు సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మత్తడి పోచమ్మ,అరేకటిక సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బద్దీ పోచమ్మ, లాడ్జి అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కట్ట మైసమ్మ బోనాల మహోత్సవంలో ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు..ప్రభుత్వ విప్ ను సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు..ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అమ్మవారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు ప్రజలు పాడిపంటలతో ఆనందంగా ఉండాలని వేడుకొన్నారు...

## అంగన్వాడీ బడి అంటే అమ్మఒడి...!

- వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి సీతక్క.
- జిల్లా అధికారులకు పలు సూచనలు.



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై - 10 (అక్షరం న్యూస్):

మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులకు సూచనలు సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ తరపున చేపట్టిన పలు కార్యక్రమాలను సమీక్షించారు. దీనిలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలలో భద్రత ఇస్తాం-పౌష్టికాహారం ఇస్తాంబీ సంరక్షణ చేస్తాం -భవిష్యత్ ఇస్తాం అని ప్రతి టీచర్ ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబానికి భరోసాను ఇస్తూ పిల్లలని అమ్మబడి లాగా అంగన్వాడి కేంద్రం లో చేర్పించాలని సూచించారు. అంగన్వాడీ సృజనాత్మకత వారి ఎదుగుదలకు తోడ్పడుతుందని వివరించాలని తెలియజేశారు... అలాగే మన కేంద్రానికి ఎక్కువ మంది మహిళలు వస్తారని వారికి పౌష్టికాహారం అందించడం మనందరి బాధ్యత అని తెలియజేశారు. దీనిలో భాగంగా సరియైన పరిమాణంలో నాణ్యతతో కూడిన సరుకులు ఇవ్వాలని సూచించారు. ఒకవేళ కాంట్రాక్టర్లు ఎవరైనా సరైన ఆహార పదార్థాలు/వస్తువులు సరఫరా చేయకపోతే అంగన్వాడీ టీచర్ ఎట్టి పరిస్థితుల్లో వాటిని తీసుకోకూడదని వాటిని తిరస్కరిస్తున్నట్టు పై అధికారులకు తెలియజేయాలని సూచించారు. వారికి సంబంధిత అంగన్వాడీ టీచర్ బయోమెట్రిక్ వేయవద్దని తెలిపారు. అలాగే వచ్చే సోమవారం నుండి వారం రోజులపాటు అంగన్వాడి బాట నిర్వహించాలని ఆదేశిచారు. మాతా శిశు సంరక్షణకు, ఆరోగ్య సంరక్షణకు, వ్యాక్సినేషన్ వంటి కార్యక్రమాలలో అంగన్వాడీ టీచర్లు ఎంతో సేవ చేస్తున్నారని కొనియాడారు. జిల్లాలో జరుగుతున్న గ్రోత్ మానిటరింగ్ పై అంగన్వాడీ కేంద్రాలలో సమయపాలన గురించి సరుకులు ఎలా ఇస్తున్నారు సరైన నాణ్యతలో ఇస్తున్నారా అందరి సమయపాలన పాటిస్తున్నారా తనిఖీలు చేస్తున్నారా తనిఖీల యొక్క నివేదికలు ఎలా ఉన్నాయి అని ఆరా తీశారు. తప్పనిసరిగా తనిఖీలు నిర్వహించి ప్రతి టీచర్ కి మార్గదర్శనం చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం లో జిల్లా సంక్షేమ అధికారి పి.లక్ష్మీరాజం, వేములవాడ అడిషనల్ సిడిపిఓ సుచరిత తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో ప్రస్తుత ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే కుమ్మక్కు రాజకీయాలు

- బిజెపికి ఓటు వేసిన ఓటర్లు, కష్టపడి పనిచేసిన వారికి కృతజ్ఞతలు
- పార్టీ సిద్ధాంతం ధర్మం కోసం అహర్నిశలు కష్టపడి పని చేయాలి
- బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్
- స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి కార్యకర్త పోటీ చేయాలి
- పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్థకు అండగా ఉంటా గోమాసే శ్రీనివాస్

పెద్దపల్లి టౌన్ జూలై 10 అక్షరం న్యూస్

పెద్దపెల్లి నియోజకవర్గంలో జరిగినటువంటి పార్లమెంట్ ఎన్నికలలో ఓట్లు వేసిన ఓటర్ మహాశయులకు అలాగే రాత్రి భవళ్లు కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతూ అభినందన సభ నిర్వహించడం జరిగింది ఈ అభినందన సభకి ముఖ్య అతిథులుగా పార్లమెంట్ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థి గోమాస శ్రీనివాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యల ప్రదీప్ కుమార్ జిల్లా అధ్యక్షుడు చంద్రపట్ల సునీల్ రెడ్డి పాల్గొన్నారు అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ రాష్టంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి దీటుగా పార్లమెంట్ ఎన్నికల్లో సంచలన తీర్పు ఇచ్చిన ప్రజలకు కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్త నాయకులకు ధన్యవాదములు తెలిపుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కంటే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి ప్రాంతంలో పుంజుకోవడంలో కార్యకర్తలు ఖుషి చాలా ఉన్నది అన్నారు ఎక్కడ లేనివిధంగా పెద్దపల్లి అసెంబ్లీలో ఎక్స్ ఎమ్మెల్యే ప్రెసెంట్ ఎమ్మెల్యే లు కుమ్మక్కు రాజకీయం చేస్తున్నారు అని అన్నారు మట్టి ఇసుక మాఫియా లో ఇద్దరు కుమ్మక్కు అయ్యి పెద్దపల్లి అసెంబ్లీ దోచుకుంటున్నారు అన్నారు ప్రస్తుత ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే ఆక్రమించుకున్న దేవాలయ భూముల గూర్చి ఎందుకు మాట్లాడం లేదు అన్నారు అలాగే రాబోయే లోకల్ బాడీ ఎలక్షన్లో కార్యకర్తలు సర్పంచులుగా వార్డు మెంబర్లుగా ఎంపీటీసీలుగా మరియు మున్సిపల్ కౌన్సిలర్ లుగా పోటీ చేయాలని కోరారు ప్రజా సమస్యల గురించి ప్రశ్నించి బాధ్యత పెంచుకోవాలని బిజెపి పార్టీ కోసం బూత్ స్థాయిలో గ్రామస్థాయిలో వెళ్లి శక్తీ మేరకు కష్టపడాలి తెలిపారు పార్టీ కోసం సిద్ధాంతం కోసం కష్టపడి పోటీతత్వంతో పని చేయాలి అన్నారు ఈ సమావేశంలో మాజి జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ చల్ల నారాయణరెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శీలారపు పర్వతాలు గొట్టముక్కల సురేష్ రెడ్డి పార్లమెంట్ కన్వీనర్ నగునూరి వెంకటేశం పార్లమెంట్ కో




కన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్ యాదవ్ అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్ అసెంబ్లీ ప్రబారి ఆర్ముల్ల పోచం మండల అధ్యక్షులు మేకల శ్రీనివాస్ కావేతి రాజగోపాల్ కుకట్ల నాగరాజు కరేంగుల శ్రీనివాస్ కొప్పుల మహేష్ పోల్సాని సంపత్ రావు కౌన్సిలర్ రాజా మందకృష్ణ ఓల్లే తిరుపతి ఇర్ల శంకర్ ఎర్రోళ్ల శ్రీకాంత్ గుడ్ల సతీష్ పెంజర్ల రాకేష్ కుక్క వంశీ వేల్పుల రమేష్ పడాల శ్రీదర్ రాజకుమార్ అడిపు రమేష్ తానే అశోక్ తోట శ్రీధర్ కొమ్మ లక్ష్మన్ పలువురు పాల్గొన్నారు

## ప్రభుత్వ పథకాల అమలు వీఆర్వోలది కీలకపాత్ర....!

- వీఆర్వో వ్యవస్థను పునరుద్ధరించాలి.
- ఎమ్మెల్యే ఆదికి వినతి పత్రం అందించిన వీఆర్వోలు.



రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, జులై - 10 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ కి బుధవారం రోజున వీఆర్వోల తరఫున వీఆర్వో వ్యవస్థను మళ్లీ పునరుద్ధరణ చేయవలసిందిగా కోరడం గురించి మెమొరాండం ఇవ్వడం జరిగింది. అందుకుగాను ప్రభుత్వ విప్పు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ సమస్యల విషయమై వీఆర్వోల అందరిని మదర్ డిపార్ట్మెంట్ కు తీసుకువెళ్తానని సర్వీస్ మ్యాటరు మాట్లాడతానని శాసనసభ సమావేశాలలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఇంతే కాకుండా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో అర్హులైన వారికి అందించడంతోపాటు భూ సమస్యల పరిష్కారంలో గ్రామ రెవెన్యూ అధికారులు కీలక పాత్ర పోషించారని చెప్పడం జరిగింది. అందులో వీర్వో ల తరుపున కావేరి తిరుపతి, మల్లయ్య, బంటు రమేష్, పండుగ పరశురాములు, రాములు, జ్యోతి, రాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## జీవనోపాధి కల్పించండి

**తహశీల్దార్ కు సూరవీడు గ్రామస్తుల వినతి.**



ములుగు/నూగూరు వెంకటాపురం/జూలై 10/ అక్షరం న్యూస్:-

మండల పరిధిలోని సూరవీడు గ్రామపంచాయ తీలో గల సూరవీడు,సూరవీడు కాలనీ,రామా నుజాపురం ఇసుక ర్యాంపులలో గిరిజనేతర కులస్తులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని బుధవారం గ్రామస్తులు తహశీల్దార్ వీరభద్ర ప్రసాద్ కు వినతి పత్రాన్ని అందజేశారు.గ్రామ స్తులు తెలిపిన వివరాల ప్రకారం..గిరిజన సొసైటీ ఇసుక రాంపులలో లారీల్లో ఇసుక చదును చేసి టార్పాలిన్ తాడు కట్టు పనికి గిరిజనులతో పాటు గిరిజనేతరులైన ఓసి,బీసీ,ఎస్సీ కులస్తు లకు అవకాశం కల్పించాలని కోరామన్నారు. మండల వ్యాప్తంగా గల అన్ని ర్యాంపులలో గిరిజన,గిరిజనేతర కులస్తులు తాడుకట్టు పనిని సమైక్యంగా చేసుకుంటూ జీవనోపాధి పొందుతు న్నట్లు తహసీల్దార్ కు వివరించామన్నారు.సూర వీడు పంచాయతీలోని ర్యాంపుల్లో రేజింగ్ కాంట్రాక్టర్లు,కొందరు స్వార్థ పరులు విభజించు పాలించు అన్న విధంగా గిరిజన,గిరిజనేతరు లను విడదీసి మాకు జీవనోపాధి లేకుండా చేస్తు న్నారని ఆవేదన చెందారు.ఇదే విషయమై జిల్లా కలెక్టర్,అడిషనల్ కలెక్టర్,ఎమ్మెల్యే తెల్లం వెంకట రావు దృష్టికి తీసుకువెళ్లామన్నారు.పేదవార మైన మాకు ఉపాధి అవకాశాలను కల్పించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.స్పందించిన అధికారులు ర్యాంపు లను పరిశీలించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు.

## సమస్యలను పరిష్కరించండి...!

- కోర్టు సమస్యలపై హైకోర్టు న్యాయమూర్తికి వినతి.
- బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం.



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై - 10 (అక్షరం న్యూస్):

వేములవాడ కోర్టుకు సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఫోర్ట్ పోలియో జడ్జ్, హైకోర్టు న్యాయమూర్తి రాధా రాణి కి బుధవారం బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం న్యాయవాదులతో కలిసి వినతి పత్రం అందించి, సమస్యలను వివరించారు. అనంతరం శాలువా కప్పి రాజన్న ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ వేములవాడ రెవెన్యూ డివిజన్, పోలీస్ సబ్ డివిజన్ లో భాగమైన కోనరావుపేట మండలం ప్రస్తుతం సిరిసిల్ల కోర్టు పరిధిలో ఉన్నందున దానిని వేములవాడ కోర్టు పరిధిలోకి తీసుకురావాలని, జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఎక్కువగా కేసులు ఉన్నందున అదనపు కోర్టు ఏర్పాటుకు, అలాగే ప్రస్తుతమున్న కోర్టు భవనంపైన మొదటి అంతస్తు నిర్మాణములకు ప్రభుత్వ పరంగా ఆర్థిక సాయం అందించాలని,అసోసియేషన్ హాల్ ను సబ్-కోర్టుకు ఇచ్చినందున, కోర్టులో న్యాయవాదుల సంఖ్య పెరిగినందున, కోర్టులోని తూర్పువైపున ఉన్న ఖాళీ స్థలములో గదులను నిర్మించడానికి ప్రభుత్వ పరంగా సహాయం అందించాలని వినతి పత్రంలో కోరినట్లు ఆయన తెలిపారు. దీనికి హైకోర్టు న్యాయమూర్తి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవదూత రజనీకాంత్, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, వేముల సుధాకర్ రెడ్డి,పొత్తూరి అనిల్ కుమార్ ,నక్క దివాకర్ , గడ్డం సత్యనారాయణరెడ్డి, నాగుల సంపత్, సంపరి శంకరయ్య, గుజ్జే మనోహర్, ఉన్నారు.

## రాష్ట్ర అయిల్ సీడ్స్ కార్పోరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ )జూలై 10: రాష్ట్ర అయిల్ సీడ్స్ కార్పోరేషన్ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన జంగా రాఘవరెడ్డిని హైదరాబాద్ లోని పరిశ్రమల భవన్ లో రఘునాథపల్లి మండల కాంగ్రెస్ నాయకులు బుధవారం కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ నాయకులు మేకల నరేందర్, గాదె రమేష్, గాదె మహేందర్ రెడ్డి, విజయ మేరీ, కంచనపల్లి, నిడిగొండ పీఏ సిఎస్ చైర్మన్లు చీమలపాటి రవిందర్, గంగిడి నర్సింహా రెడ్డి, మండల నాయకులు పేర్నె రవి, అల్లిబిల్లి కృష్ణ, జీడికంటి రాజ్ కడారి రవి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జూలై 10 :

హైదరాబాదులోని సచివాలయంలో బుధవారం రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డినిమాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ముఖ్యమైన ఆర్అండ్‌బీ రోడ్ల నిర్మాణం, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అవసరమైన మరమ్మతు పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సానుకూలంగా స్పందించి నట్లు ఎమ్మెల్యే కడియం తెలిపారు

## 12న ద్విచక్ర వాహనాల వేలం నిర్వహణ.. ఎక్సైజ్ శాఖ ఇన్స్ పెక్టర్ శిరీష

పెద్దపల్లి ప్రతినిధి జూలై 10 అక్షరం న్యూస్

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్, పెద్దపెల్లి పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన ద్విచక్ర వాహనాలను జూలై 12 న ఉదయం 11 గంటలకు వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ శాఖ ఇన్స్ పెక్టర్ శిరీష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలంలో పాల్గొనాలనుకునే వారు మోటార్ వెహికల్ ఇన్స్ పెక్టర్ ఇచ్చిన అప్ సెట్ ధరలో 50 శాతం ధరావత్తు డిపాజిట్ చేసి వేలంలో పాల్గొనవచ్చని, ఇట్టి డిపాజిట్ వాహనం వేలంలో రానివారికి తిరిగి ఇవ్వబడుతుందని, వాహనాల గురించి ఏదైనా సందేహం ఉంటే పెద్దపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నందు సంప్రదించవచ్చని శిరిష ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మెరుగైన వైద్యం అందించాలి

### మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్



కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా జూలై 10 అక్షరం న్యూస్: గుండెపోటుకు గురైన వ్యక్తికి మెరుగైన వైద్యం అందించాలని మండల మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ కోరారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఊషనపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు ఎండి హుస్సేన్ (సహారా ఇండియా ఏజెంట్) మంగళవారం రాత్రి గుండెపోటు రావడంతో కరీంనగర్ లోని చెల్మెడ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం కోసం చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ ఆసుపత్రికి వెళ్లి గుండెపోటుకు చికిత్స పొందుతున్న వ్యక్తిని పరామర్శించి డాక్టర్లతో మర్యాదపూర్వకంగా మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని చెప్పడం జరిగింది.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా జూలై 10 అక్షరం న్యూస్: మండల కేంద్రానికి చెందిన బంగారి రాజు ఇటీవల అనారోగ్య సమస్యతో మరణించిన విషయం అందరికీ తెలిసిన విషయమే ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ సమయానికి అందుబాటులో లేని కారణంగా బుధవారం మృతుని కుటుంబ సభ్యులను మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ పరమాశించారు. వారివెంట మాజీ ఎంపిటిసి బంగారి రమేష్, ఎనగంటి రవి, రానవేన క్రాంతి కుమార్, ఎనగంటి నవీన్ ఉన్నారు.

## డీజీపీ జితేందర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన టీపిసిసి అధికార ప్రతినిధి లోకేష్ యాదవ్



ఖమ్మం/ వైరా జూలై 10 (అక్షరంన్యూస్)

తెలంగాణ డీజీపీగా నియమితులైన సందర్భంగా హైదరాబాదులో సీనియర్ ఐపీఎస్ అధికారి జితేందర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ లోకేష్ యాదవ్

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు

- పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు
- వైద్యుల సూచనల పాటించాలి.
- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు.



పెద్దపల్లి రూరల్ జూలై 10 అక్షరం న్యూస్

సీజనల్ వ్యాధులు నియంత్రణకు తగిన చర్యలు తీసుకుంటున్నామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేట గ్రామస్థులు గ్రామాల్లో జ్వరాలు ప్రబాలుతున్నాయని మంగళవారం ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా స్పందించి వైద్య, పీఆర్ అధికారులతో కలిసి బుధవారం గ్రామాన్ని సందర్శించారు. ప్రజలకు విష జ్వరాలు రావడానికి గల కారణాలను అడిగి తెలుసుకుని వైద్యలతో మాట్లాడి నియంత్రణకు తగిన చర్యలు వెంటనే తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో వార్డుల్లో పర్యటించి జ్వరపీడితులను పరామర్శించి ధైర్యం చెప్పారు. పరిసరాలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా రోగాలు దూరమవుతాయని తెలిపారు. ప్రజలు డాక్టర్ల సూచనలు పాటించాలని, ఇంటి పరిసరాలలో వృధా, వర్షం నీరు నిలువ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల నియంత్రణలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. పంచాయితీ అధికారులు పారిశుధ్యం, తాగునీటి క్లోరినేషన్ పై దృష్టిసారించాలని ఆదేశించారు. వ్యాధులు సోకినట్లు అనుమానితులుంటే వెంటనే ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది ప్రజలకు ఎల్లపుడూ అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే విజయరమణ రావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపిఓ సుదర్శన్, నూగిల్ల మల్లయ్య, సందనవేన రాజేందర్, మాజీ జడ్పీటిసి బండారి రాంమూర్తి, బూతగడ్డ సంపత్, కట్కూరి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్, నాయకులు కొమ్ము అభిలాష్, దొడ్డుపల్లి జగదీష్, కరుణాకర్, పోసాని మల్లేష్, సాగర్, శరత్ గజ్జెల కనకయ్య, మాజీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైద్య అధికారులు, అశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రోడ్డు లేక చదువుకు దూరమవుతున్న విద్యార్థులు

- ఎమ్మెల్యే , అధికారులు మారిన రోడ్డు గురించి పట్టించుకునే నాథుడే కరువు...
- నెహ్రూనగర్ వాసుల బాధ ఎవరికి చెప్పుకుంటే తీరుతుంది....?



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జులై.10/ అక్షరం న్యూస్‌బీ రోడ్డు లేక నడిచే దారి పూర్తిగా జలమయమై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎంత మంది ఎమ్మెల్యేలు మరీనా నెహ్రూనగర్ రోడ్డుకు మాత్రం మహర్దశ రావట్లేదు. రోడ్డు లేక నేటికి మోకాల్లోతు నీళ్లలో ప్రజలు ప్రయాణిస్తున్నారు ఇక్కడి ప్రజలు. ఇంత ఘోరం ఎక్కడో కాదు మన కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ మున్సిపాలిటీలోని నెహ్రూ నగర్ కే.ఏల్.అర్ డిగ్రీ కళాశాల వెనుక భాగంలో పేరుకు మాత్రమే మున్సిపాలిటీ కానీ అభివృద్ధికి నోచుకోక నడుచుటకు రోడ్డు లేక, నడిచే దారి కూడా పూర్తిగా వర్షంతో జలమయం మై చిన్న పాటి చెరువును తలపిస్తోంది. ఇక్కడ రోడ్డు లేదని గత ఏడాది నుండి అధికారులకు పలుమార్లు పిర్యాదు చేసిన పట్టించుకోలేదు కదా కనీసం కన్నెత్తి చూడలేదని, నెహ్రూనగర్ రోడ్డు గురించి పలుమార్లు ప్రజా ప్రతినిధులకు తెలిపిన ఉపయోగం లేదని, రోడ్డు విషయంలో మున్సిపల్ అధికారులను కలిసి రోడ్డు పరిస్థితి ఏంటి చాలా ఇబ్బందిగా ఉంది చాలా రోజులు అవుతుంది మీకు ఫిర్యాదు చెసి అని అడుగితే, నిధులు అమలు కాలేదని కొందరు, నిధులు మంజూరు అయ్యాయి కానీ టైం పడుతుందినీ ఇంకొందరు చెప్తూ కాలయాపన చేస్తున్నారని, అసలు నిధులు వచ్చాయా లేదా? మా కాలనికి రోడ్డు వేస్తారా లేదా అని ఇక్కడి ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అసలే వర్షాకాలం ,వర్షం పడితేచాలు పిల్లలు స్కూల్ కి వెళ్ళుటకు ఆటోలు కూడా రాలేనంతగా నీళ్లు నిండి ఉంటున్నాయని, నడిచి స్కూల్ కు వెళ్లే కొంత మంది పిల్లలు చదువుకు దూరమవుతున్నారని, ఉద్యోగులు సైతం బైక్ ల మీద విధులకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని, ముఖ్యంగా మహిళలు , వృద్ధులు ఈ రోడ్డు గుండా వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని, ఒక పక్క కరెంట్ తీగలు నీటిలో పడుతున్నాయని, జరగరాణి ప్రమాదం జరిగే వరకు అధికారులు వేచి చూస్తారా అని కాలనీ వాసులు వాపోతున్నారు .నెహ్రూనగర్ రోడ్డు ను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే స్థానిక మున్సిపాలిటీ అధికారులు చొరువ తీసుకొని తక్షణం రోడ్డు నిర్మాణం చేస్తే ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# జాతీయ రహదారుల నిర్మాణానికి గడువులోగా భూ సేకరణ పూర్తి చేయాలి

- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- జూలై నెలాఖరు నాటికి భూ సేకరణ ఆర్బిట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలి
- జాతీయ రహదారుల భూ సేకరణ పురోగతిపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి



పెద్దపల్లి, ప్రతినిధి జూలై -10 అక్షరం న్యూస్

జాతీయ రహదారుల నిర్మాణానికి గడువు లోగా భూ సేకరణ పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి జాతీయ రహదారుల భూ సేకరణ పురోగతి పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

రిజనల్ రింగ్ రోడ్డు ఎక్స్ ప్రెస్ వే ఉత్తర భాగం, మంచిర్యాల-వరంగల్- ఖమ్మం- విజయవాడ ఎన్.హెచ్ 163జి, ఆర్మూర్ -జగిత్యాల-మంచిర్యాల ఎన్.హెచ్ 63 నిర్మాణాలకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ పురోగతిపై సంబంధిత జిల్లా కలెక్టర్ లు, ఇతర ఉన్నతాధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించి పలు సూచనలు చేశారు.మంచిర్యాల-వరంగల్- ఖమ్మం- విజయవాడ ఎన్.హెచ్ 163జి జాతీయ రహదారి మన రాష్ట్రంలో దాదాపు 334 కిలోమీటర్ల మేర ఉంటుందని, దీనికి సంబంధించి 1383 హెక్టార్ల భూ సేకరణ చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు 1284 హెక్టార్ల భూమికి అవార్డు పాస్ చేశామని, 415 హెక్టార్ల భూమి జాతీయ రహదారుల అథారిటీకి అప్పగించడం జరిగిందని అధికారులు వివరించారు.

ఈ సందర్భంగా లిరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ,లి ఎన్.హెచ్ 163జి పరిధిలో పెండింగ్ లో ఉన్న 99 హెక్టార్ల భూ సేకరణ ప్రక్రియ నెల రోజుల వ్యవధిలో పూర్తి చేయాలని అన్నారు. భూ సేకరణ అవార్డు పాస్ చేసి భూ బదలాయింపు జరగని సంబంధిత రైతులు, భూ యాజమాన్యంతో చర్చించి ఆర్బిట్రేషన్ కు వచ్చేలా చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి అన్నారు.

ఆర్బిట్రేషన్ ప్రక్రియలో జాతీయ రహదారుల అధికారులను భాగస్వామ్యం చేయాలని, గత 6 నెలల కాలంలో సంబంధిత భూ సేకరణ ప్రాంతాల్లో జరిగిన అత్యధిక విలువ లావాదేవీల డాక్యూమెంట్ లు ఆర్బిట్రేషన్ ద్వారా జారీ చేసే అవార్డులతో జత చేయాలని, జూలై నెలాఖరు నాటికి ఆర్బిట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. భూ సేకరణ ప్రక్రియలో కలెక్టర్ లు నేరుగా రైతులతో చర్చించాలని, వారికి జాతీయ రహదారుల అథారిటీ ద్వారా మెరుగైన పరిహారం అందించేందుకు కృషి చేస్తున్నామని భరోసా కల్పించాలని అన్నారు. జాతీయ రహదారులనిర్మాణంలో కోల్పోతున్న అటవీ శాఖ భూములకు ప్రత్యామ్నాయ భూములు గుర్తించి అఫారెస్టేషన్ ప్రారంభించాలని, అటవీ శాఖ ద్వారా అవసరమైన అనుమతులు త్వరగా సాధించేందుకు అధికారులుసమన్వయంతో పని చేయాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మంచిర్యాల - వరంగల్ గ్రీన్ ఫీల్డ్ 4 లైన్ల జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా పెద్దపల్లి జిల్లాలో 37 కిమి మేర రోడ్డు నిర్మాణం జరుగనుందని, దీనికి సంబంధించి 204.4 హెక్టార్ల భూ సేకరణ చేయాల్సి ఉండగా 196.3 హెక్టార్ల భూ సేకరణ అవార్డు పాస్ చేశామని, పరిహారంతో రైతులు సంతృప్తి చెందక భూములు అప్పగించడం లేదని, రైతులతో పలు మార్లు చర్చలు జరిపి ఆర్బిట్రేషన్ కు వచ్చేందుకు ఒప్పించామని అన్నారు. జాతీయ రహదారుల అధికారులను భాగస్వామ్యం చేస్తూ, సరైన ఆధారాలతో ఆర్బిట్రేషన్ అవార్డు పాస్ చేస్తామని, జూలై నెలాఖరు నాటికి ఆర్బిట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి సవరించిన అవార్డులు జారీ చేస్తామని, ఆర్బిట్రేషన్ ప్రకారం పరిహారం విడుదల చేసిన 10 రోజులలో భూమి జాతీయ రహదారుల ఆథారిటి అప్పగిస్తామని కలెక్టర్ తెలిపారు. పెండింగ్ ఉన్న 8.1 హెక్టార్ల భూ సేకరణ నెల రోజుల వ్యవధిలో పూర్తి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్, జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలకు నిలయమైన పెద్దపెల్లి ప్రభుత్వ ఆసుపత్రి

- యువజన మహిళ సంఘాలు పివైఎల్ పిఓడబ్ల్యూ డిమాండ్



పెద్దపల్లి టౌన్ జూలై 10 అక్షరం న్యూస్

ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ రాష్ట్ర నాయకులు భూషణ వేణి కృష్ణ మాట్లాడుతూ పెద్దపెల్లి ఆసుపత్రిలో బాలుడు సెప్టిక్ ట్యాంక్ లో పడటం విషాదకరమైన వార్త అని అన్నారు ప్రభుత్వ ఆసుపత్రి అధికారుల నిర్లక్ష్యం పట్ల నేడు డ్రైనేజీలో బాలుడు పడటం ఒకవైపు రాష్ట్ర వ్యాప్తంగా ఆస్పత్రిలో సౌకర్యాలు లేవుని పివైఎల్ గా ఎన్నో వినతి పత్రాలు మెమొరాలను ఇచ్చిన ఇప్పటికి ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం జరిగిందని తెలిపారు మరియు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలపై గత కొంత కాలం నుండే యువజన సంఘం మహిళ సంఘాలుగా మేము అనేక కార్యక్రమాలలో ద్వారా చెప్తూ వచ్చాం కానీ ప్రభుత్వం మాత్రం ఎలాంటి సౌకర్యాలు చేయకుండా పేద ప్రజలు కార్పొరేటు ఆసుపత్రి లో వేలాది ఫీజుల దోపిడిని భరించలేకనే ఉచిత వైద్యం కోసం ఆసుపత్రిలోకి వస్తుంటే కనీస సౌకర్యాలు అందించలేని ప్రభుత్వం తక్షణమే స్పందించాలని మహబూబాబాద్ కు చెందిన కుటుంబం ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చి తన కొడుకుని ఇలాంటి పరిస్థితిలో చూస్తాం అనుకోలేదు ప్రభుత్వం ఇకనైనా వారి కుటుంబాన్ని ఆదుకొని ఆస్పత్రి అధికారులపై చర్యలు తీసుకొని ఆస్పత్రి అభివృద్ధికై మరింత కృషి చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి జిల్లా నాయకులు స్వరూపం యువజన నాయకులు అభిరామ్ రమేష్ సాయి తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

- పార్టీని దెబ్బతీసే కుట్రలను భగ్నం చేయాలి
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టెంపెల్లి ఐలయ్య

హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 10(అక్షరం న్యూస్):



త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలని భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టంపల్లి ఐలయ్య బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ప్రజలతో మమేకంమై ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమం గ్రామ గ్రామాన ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఐక్యత చాటుతామని అన్నారు. ఎన్నికల ముందు పార్టీ శ్రేణులను కొందరు గందరగోళ పరిచే అవకాశం ఉందన్నారు. అలాంటి వాటిని తిప్పికొట్టే విధంగా పని చేయాలని కోరారు.తమ ప్రభుత్వం పని చేస్తుంటే కాళ్లలో కట్టె పెట్టినట్లు మండల కాంగ్రెస్ పై కొందరు వ్యక్తులు కావాలని విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మండల కాంగ్రెస్ లో ఎంతమంది సీనియర్ నాయకులం ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలల్లో గందరగోళం సృష్టించడానికే అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎలాంటి విమర్శలకు తావు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో ముందున్నామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ కార్యకర్తలు సంసిద్ధంగా ఉండాలని, పార్టీ కోసం కష్టపడ్డ వారికే, స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం ఉంటుందని, అధిష్టానం చెప్పిన విషయాన్ని మరవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు పెట్టేందుకు కుట్రలు జరుగుతున్నాయని, మండల కాంగ్రెస్ కార్యకర్తలు ఆ కుట్రలను భగ్నం చేయాలని కోరారు.

## బోడ కాంతమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి, శ్రద్ధాంజలి ఘటించిన కాంగ్రెస్ పార్టీ నేతలు..



ఖమ్మం/వైరా జూలై 10 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడ శ్రావణ్ కుమార్ మాతృమూర్తి బోడ కాంతమ్మ నగరంలోని గోపాలపురంలో గుండెపోటుతో మృతి చెందారు. ఆమె పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం పరికపల్లి మాట్లాడుతూ... బోడ శ్రావణ్ కుమార్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీనివాస్ దారావత్ సైదులు , గడల నరేంద్ర నాయుడు, జర్నలిస్టు బండి కుమార్, పాపగాంటి చిన్న బాబు తుళ్ళూరు నవీన్ రంజిత్ కావూరి శ్రీను పడిమల నరేష్ కటుకూరి నరసింహారావు బండారు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ పరీక్షల గడువు పెంచాలి...



ములుగు/నూగూరు వెంకటా పురం/జులై 10/ అక్షరం న్యూస్:-

డీఎస్సీ పోటీ పరీక్షలకు సమాయత్తమౌతున్న అభ్యర్థులకు సమయం సరిపోవడం లేదని మూడు నెలల గడువు పెంచాలని కోరుతూ బిఆర్ఎస్ విద్యార్థి,యువజన విభాగాల ఆధ్వర్యంలో బుధవారం మండల తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్ కు వినతి పత్రాన్ని అంద జేశారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఉద్యోగ నియామక ప్రకటన కాలమా నినిని వెంటనే విడుదల చేయాలన్నారు.గ్రూప్ వన్ పోస్టులను పెంచాలని అన్నారు.నిరుద్యోగ భృతిని వెంటనే అందించాలని డిమాండ్ చేశారు.విద్యార్థినులకు స్కూటీలు అందజే యాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ కార్య క్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు న్యాయవాది చిడెం రవికుమార్,ఎంపీటీసీ సున్నం సాంబశివ రావు,కిరణ్,సీనియర్ నాయకులు బొల్లె చల మయ్య,నాగేశ్వర్ రెడ్డి,రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# అప్పు ఇచ్చి.. ఇల్లు ఆక్రమించి..





- అధిక వడ్డీతో ఆగమవుతున్న సామాన్యులు
- వడ్డీలకు వడ్డీ వేస్తూ.. ఆస్తులు లాక్కుంటున్న వైనం
- లేదంటే కేసులు పెడతామని బెదిరింపులు

హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 10(అక్షరం న్యూస్):

డబ్బు అవసరాలు ఆసరాగా చేసుకుని అప్పులిచ్చి వడ్డీలకు వడ్డీలు వసూలు చేస్తూ సామాన్యుల ఆస్తులు లాక్కుంటున్న వడ్డీ వ్యాపారి ఆగడాలతో బాధితులు ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారు. బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రాంనగర్ గ్రామానికి చెందిన బాధితుడు ఏమునూరి సంపత్ మీడియా ముందుకు వచ్చి తన గోడు వెళ్లబోసుకున్నాడు. బాధితుడు సంపత్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గట్లనర్సింగపూర్ గ్రామానికి చెందిన ఓ వడ్డీ వ్యాపారి, చుట్టూ గ్రామాల్లో అధిక వడ్డీలకు అప్పులు ఇస్తున్నాడు. వందకు రూ.5 నుండి రూ.10 వరకు ముక్కుపిండి వసూలు చేస్తున్నాడు. వడ్డీకి వడ్డీ అప్పులు తిరిగి చెల్లించకుంటే బాధితులకు ఉన్న ఆస్తులు రాయించుకుని వాళ్ళను అక్కడనుండి తరిమేస్తున్నడని వాపోతున్నాడు. తాను రూ. 3 లక్షలు అతని దగ్గర అప్పు తీసుకుంటే వాటికి వడ్డీలకు వడ్డీ లెక్కించి రూ.9 లక్షలు ఇవ్వాలని బెదిరిస్తున్నట్లు చెప్పుకొచ్చాడు. మా కుటుంబ సభ్యులకు చెందిన ఇల్లు దౌర్జన్యంగా ఆక్రమించి అప్పు చెల్లించకుంటే ఆ ఇల్లు సదరు వడ్డీ వ్యాపారి పేరా రాయాలని భయబ్రాంతులకు గురిచేసినట్లు తెలిపాడు. బెదిరింపులతో సంతకాలు చేయించుకుని ఇప్పుడు మా కుటుంబ సభ్యులను ఇంట్లోకి రానివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఎక్కువ మాట్లాడితే కేసులు పెట్టి జైలుకు పంపుతామని భయపెడుతూ.. పోలీస్ స్టేషన్ లో కేసులు పెట్టె ప్రయత్నం చేసాడని వాపోయాడు. ఆ వడ్డీ వ్యాపారి బాధితులు ఇంకా మండలంలో చాలా మంది ఉన్నారని, అతని ఆగడాల నుండి తమని రక్షించాలని సంపత్ వేడుకుంటున్నాడు. వడ్డీలకు వడ్డీలు వసూలు చేసి ఆస్తులు లాక్కుంటున్న వారి బారి నుంచి సామాన్య ప్రజలను రక్షించి సదరు అక్రమ వడ్డీ వ్యాపారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు పలువురు కోరుతున్నారు.

# తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా..





- ధర్నాలో పాల్గొన్న అంగన్వాడీలు, ఆశాలు
- తమ డిమాండ్లను పరిష్కరించాలని తహసిల్దార్ కు వినతి

హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 10(అక్షరం న్యూస్):

ఆల్ ఇండియా డిమాండ్స్ డే సందర్భంగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ బుధవారం ధర్నా చేపట్టారు. గత ప్రభుత్వ హయాంలో సమ్మె చేసిన తమ డిమాండ్లను పరిష్కరించలేదని, కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మూడు నెలల్లో పరిష్కరిస్తామన్న తమ సమస్యలను ఏడు నెలలైనా పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కనీస వేతనం రూ.26 వేలతో పాటు, ఆన్లైన్ వర్క్ తో పెరిగిన పనిభారాన్ని తగ్గించాలని ఆశ కార్యకర్తలు డిమాండ్ చేశారు. సర్వేల పేరుతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. పని భారం ఎక్కువై చనిపోయిన ఆశ కార్యకర్తలకు రూ.50 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరోవైపు 65 సంవత్సరాలు నిండిన అంగన్వాడి టీచర్లు, ఆయాలను విధులకు రావద్దని అధికారులు ఒత్తిడి చేస్తున్నారని అంగన్వాడి టీచర్లు వాపోయారు. 65 సంవత్సరాల నిండిన అంగన్వాడి టీచర్లకు రూ .2 లక్షలు,ఆయాలకు లక్ష రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 10 ని వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి మండల అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు వినతి పత్రం

**గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**



శేరిలింగంపల్లి జూలై 10 అక్షరం న్యూస్ ప్రతినిధి శేరిలింగంపల్లి నియోజకవర్గం, శేరిలింగంపల్లి మున్సిపల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి తో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలో చేపట్ట వలిసిన అభివృద్ధి పనులపై చర్చించి, నల్లగండ్ల హుడా కాలనీ, నానక్ రామ్ గూడ, గౌలిదొడ్డి, కేశవ నగర్, గోపనపల్లీ లో భూగర్భడ్రైనేజీ,సీసీ రోడ్డు, మంచి నీళ్లు విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అనంతరం నల్లగండ్ల హుడా కాలనీ గల కమ్యూనిటీ హాల్ కు మరమ్మత్తులు చేపట్టాలని, ఖజాగూడ లో గల సాయి ఐశ్వర్య కాలనీ,లో ఉన్న పార్క్ స్థలంలో ఓపెన్ జిమ్, చిల్డ్రెన్స్ పార్క్ చేయాలనీ సూచించారు. క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసి ప్రహరీ గోడ, కేశవా నగర్ కాలనీ లో స్మశాన వాటిక అభివృద్ధి కృషి చేయాలని కోరారు. ఈ మేరకు జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి కి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. .ఈ కార్యక్రమంలో నల్లగండ్ల హుడా కాలనీ అధ్యక్షులు జలేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు రంజిత్ పూరి, కోశాధికారి దొర బాబు, అర్జున్ రావు సీనియర్ నాయకులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ ఏనుకూరులో వనమహోత్సవం





ఖమ్మం/ వైరా జూలై 10 (అక్షరంన్యూస్)

బుధవారం వన మహోత్సవం కార్యక్రమం జడ్పీహెచ్ఎస్ ఎన్కూర్లో వివిధ రకాల పూలు పండ్ల మొక్కలు నాటడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు కే సైదయ్య తెలిపారు. మొక్కలు నాటడం వలన గాలిలో ఆక్సిజన్ స్థాయి పెరుగుతుందని, ప్రమాదకరమైన కాలుష్యకారకాలు తొలగించబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్ , మండల విద్యాశాఖ అధికారి జయరాజు , ఉపాధ్యాయులు బత్తుల వెంకటేశ్వర్లు, రాఘవరావు, రాధాకృష్ణ ,శ్రీధర్ ,కస్తూరి, విజయలక్ష్మి, పుల్లయ్య, చంద్రప్రకాష్ ,వర్జినియా, రాంబాబు, నరసింహారావు, సులోచన, బీమ్ సింగ్ ,హతిరామ్, వీరయ్య, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కల్కి రేట్లు భారీగా పెంపు




### థియేటర్లకు దూరంగా మిడిల్ క్లాస్

హైదరాబాద్,జూలై10 అక్షరం న్యూస్)

కల్కిచిత్రంలో ఇండియన్ సినిమా లెజెండ్స్ అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్ నటించడంతో.. ఈ చిత్రం వాల్యూ మరింత పెరిగింది. ఈ చిత్రానికి ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన స్పందనతో పాటు బాక్సాఫీస్ బొనాంజా కలెక్షన్లతో దూసుకుపోతుంది. సైకాలాజికల్, మైథలాజికల్, సోషల్ డ్రామా ఇలా డిఫరెంట్ జానర్‌లను కలిపి ఓ కొత్త ప్రయోగం చేసి సక్సెస్ అయ్యారు. ఈ చిత్రాన్ని దర్శకుడు నాగ్ అశ్విన్. అయితే ఈ చిత్రానికి వచ్చిన పాజిటివ్ టాక్, బజ్‌ను బట్టి ఈ సినిమా కలెక్షన్లు సునాయసంగా 1000 కోట్లకు పైగా వసూలు చేస్తుందని అంచనా వేశారు. సినిమా రిలిజై దాదాపు రెండు వారాలు దాటింది. ఇప్పటి వరకు ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం 840 కోట్ల గ్రాస్‌కు చేరుకుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రం దాదాపు 250 కోట్లకు పైగా గ్రాస్‌ను వసూలు చేసిందని ట్రేడ్ విశ్లేషకులు చెబుతున్నారు. అయితే 'కల్కి 2898ంఆ' సినిమాకు వచ్చిన బజ్, పాజిటివ్ టాక్, రివ్యూలను బట్టి చూస్తే ఈ చిత్రం ఇంతకంటే ఎక్కువే వసూలు చేయాల్సిందని కొంత మంది అంటున్నారు. దీనికి ముఖ్యకారణం టిక్కెట్ల రేట్లు పెంచడమే అని అంటున్నారు. మల్టీప్లెక్స్‌లో ఈ చిత్రం టిక్కెట్ రేటు 400 రూపాయల నుండి 500 వరకు వుండటంతో చాలా మంది మధ్యతరగతి కుటుంబాలు అంతగా ఆసక్తి చూపలేదని చెబుతున్నారు. కనీసం రెండో వారంలోనైనా టిక్కెట్ల ధర తగ్గించి వుంటే.. ఖచ్చితంగా కలెక్షన్లు మరింత పెరిగేవి అని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి.టిక్కెట్ల ధర తమకు అందుబాటులో లేకపోవడంతో మిడిల్‌క్లాస్ ఆడియన్స్ ఓటీటీలో వచ్చినప్పుడు చూద్దాంలే అని థియేటర్లకు వైపు వెళ్లడానికి ఆసక్తి చూపలేదు. కానీ 'కల్కి 2898ంఆ' సినిమాను థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ చేయాల్సిన సినిమా.. ఇలాంటి సినిమాను కూడా టిక్కెట్ల రేట్ల వల్ల ఆడియన్స్ చూడలేకపోవడం కాస్త ఇబ్బందికరమే. సో.. 'కల్కి 2898ంఆ' సినిమా వసూళ్లకు టిక్కెట్ల ధర పెంపుదల ఎంత అడ్వాంటేజీ అయ్యిందో.. అంతే మైనస్ అయ్యిందని కొంత మంది కామెంట్స్ చేస్తున్నారు.

# సోషియో ఫాంటసీ చిత్రలకు బహుళ ఆదరణ

### ఇది ఈ నేల గొప్పతనమన్న నటి మంచు లక్ష్మి



హైదరాబాద్,జూలై10 అక్షరం న్యూస్)

శక్తిమంతమైన సోషియో ఫాంటసీ కథల్ని తీసి ప్రేక్షకులకు చూపిస్తున్నామంటే అది మన నేల గొప్పతనమే' అన్నారు నటి మంచు లక్ష్మి.ఆమె ప్రధాన పాత్రధారిగా తెరకెక్కిన చిత్రం 'ఆదిపర్వం'. శివ కంఠంనేని, ఆదిత్య ఓం, ఎస్తర్ నోరోన్హా కీలక పాత్రలు పోషించారు. సంజీవ్ మేగోటి దర్శకత్వం వహించారు. ఎమ్.ఎస్.కె నిర్మాత. తెలుగుతోపాటు, తమిళ, కన్నడ, హిందీ, మలయాళంలో రూపొందిన ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల హైదరాబాద్‌లో పాటల్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా మంచు లక్ష్మి మాట్లాడుతూ దేవతగా నటించాలన్నా... దెయ్యం పాత్ర అయినా ఈమధ్య నన్నే సంప్రదిస్తున్నారు. 'యక్షిణి' అనే వెబ్ సిరీస్ చేశాను. చాలా మంచి స్పందన వచ్చింది. ఆ వెంటనే 'ఆదిపర్వం' చేశా. ఓ మంచి సోషియో ఫాంటసీ చిత్రమిది. మా బృందమంతా ఎంతో కష్టపడి ఈ సినిమా చేసింది. నేను గతేడాది మొత్తం యాక్షన్ సన్నివేశాల్లో నటిస్తూనే ఉన్నా. అంతగా నాతో యాక్షన్ చేయించారు. మా దర్శకుడు ఓ భగీరథ ప్రయత్నమే చేశాడు. ఇంత భారీ చిత్రాన్ని సీజీతో సహా పూర్తి చేసి వేగంగా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తుండడం అభినందనీయం' అన్నారు. దర్శకుడు సంజీవ్ మేగోటి మాట్లాడుతూ 'నాగులాపురం నాగమ్మ పాత్రలో అలరిస్తారు మంచు లక్ష్మి. ఆమె ఈ ప్రాజెక్ట్‌లోకి వచ్చాక సినిమా స్వరూపమే మారిపోయింది. ఇంటిల్లిపాదికీ నచ్చే చిత్రమిది' అన్నారు. శివ కంఠంనేని మాట్లాడుతూ 'నేను క్షేత్రపాలకుడి పాత్రలో నటించా. నా మేకప్ కోసమే మూడు గంటల సమయం పట్టేసింది. నేను చేశానని చెబితే తప్ప గుర్తు పట్టలేని విధంగా ఉంటుందా పాత్ర. ఓ మంచి ప్రయత్నంగా ఈ సినిమా నిలిచిపోతుంది' అన్నారు. ఈ కార్యక్రమంలో గీత రచయిత సాగర్ నారాయణ్, సంగీత దర్శకులు దొంతం ప్రవీణ్, మాధవ్ సైబా, గూడ రామకృష్ణ, బీఎన్ శర్మ, వెంకట్ కిరణ్, జెమినీ సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

# టూ పీసెస్ డ్రెస్ వేసుకోమన్నాడు



### అలనాటి ఫోటో షూట్ గుర్తు చేసుకున్న మనీషా

హైదరాబాద్,జూలై10అక్షరం న్యూస్)

'బొంబాయి'తో దక్షిణాది సినీప్రియులకు చేరువయ్యారు నటి మనీషా కొయిరాల. ఆ సినిమా విజయం తర్వాత పలు కోలీవుడ్ చిత్రాల్లో నటించి మెప్పించారు. కెరీర్ ప్రారంభంలో తనకు ఎదురైన చేదు అనుభవాన్ని మనీషా తాజాగా గుర్తుచేసుకున్నారు. కెరీర్ ప్రారంభంలో ఫొటోషూట్‌లు చేస్తామని కొందరు అడిగేవారు. ఆ సమయంలో ఓ ఫొటోగ్రాఫర్ నన్ను తెగ ప్రశంసించాడు. నేను సూపర్‌స్టార్ అవుతానంటూ పొగిడాడు. ఆ తర్వాత టూ పీసెస్ డ్రెస్ తీసుకొచ్చి వేసుకోవాలని సూచించాడు. నేను స్విమ్మింగ్ చేసే సమయంలోనే ఇలాంటి డ్రెస్‌లు వేసుకుంటానని.. సినిమాల్లో అవకాశాల కోసం ఇలాంటి డ్రెస్‌లు వేసుకోను అని నిర్మొహమాటంగా చెప్పేశాను. దీంతో ఆయన నన్ను తిట్టి అక్కడినుంచి వెళ్లిపోయాడు. 'కరగడానికి నిరాకరించే మట్టిముద్ద నుంచి ఎవరూ బొమ్మను తయారుచేయలేరు' అని అన్నాడు. నేను ఆ మాటలను ఇప్పటికీ మర్చిపోలేదు. అందరి మనస్తత్వం ఒకేలా ఉండదని అర్థం చేసుకున్నా. పెద్ద సెలబ్రిటీ అయ్యాక అతడే వచ్చి నాకు ఫొటోషూట్ చేశాడు' అని మనీషా గుర్తుచేసుకున్నారు. 1991లో ఇండస్ట్రీకి వచ్చిన మనీషా ఆతర్వాత పలు భాషల్లో వరుస హిట్ చిత్రాల్లో నటించి అలరించారు. 'బొంబాయి'తో తెలుగు ప్రేక్షకులకు అభిమాన నటిగా మారారు. 2012లో ఆమె అండాశయ క్యాన్సర్‌తో బాధ పడుతున్నట్లు వెల్లడించారు. 2014లో దానినుంచి కోలుకున్నట్లు తెలిపారు. క్యాన్సర్ బారినపడడంతో కొన్నేళ్లపాటు విరామం తీసుకున్న ఆమె ఇటీవల సంజయ్‌లీలా భన్సాలీ తెరకెక్కించిన 'హీరామండి' వెబ్ సిరీస్‌లో మల్లికాజాన్‌గా తన నటనతో ఆకట్టుకున్నారు. ప్రస్తుతం ఇది నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రసారమవుతోంది. త్వరలోనే ఈ వెబ్‌సిరీస్ రెండో భాగం ప్రారంభం కానుంది..

## కల్కిని ప్రేక్షకులతో కలసి చూడాలని ఉంది


### దర్శకుడు నాగ్ అశ్విన్‌ను ఇంటర్వ్యూ చేసిన బచ్చన్



హైదరాబాద్,జూలై10 అక్షరం న్యూస్)

నాగ్ అశ్విన్ దర్శకత్వంలో ప్రభాస్ నటించిన 'కల్కి 2898 ఏడీ'ను తెలుగు ప్రేక్షకులతో కలిసి చూడాలని ఉందన్నారు ప్రముఖ నటుడు అమితాబ్ బచ్చన్. ఈ చిత్రం భారీ విజయాన్ని సాధించిన నేపథ్యంలో దర్శకుడిని ఆయన ప్రత్యేక ఇంటర్వ్యూ చేశారు. తాజాగా దానికి సంబంధించిన ప్రోమోను నిర్మాణ సంస్థ విడుదల చేసింది. 'కల్కి'లో చేసినందుకు వస్తోన్న ప్రశంసలు నా నటనకు అనుకోవడం లేదు. ఆ పాత్ర, కాన్సెప్ట్‌కు వస్తున్నాయి. 'కల్కి'లో దీపికా పదుకొణె పాత్ర అద్భుతం. ఈ ఐడియా వచ్చినందుకు మిమ్మల్ని (నాగ్ అశ్విన్) ప్రశంసించాలి. ఆమె నిప్పుల్లో నడుచుకుంటే వచ్చే సన్నివేశం హైలైట్. కానీ అందులో తనకేం కాకుండా చూపించారు. ఈ విషయంపై నేను ప్రేక్షకుల అభిప్రాయాలు తెలుసుకోవాలి. సినిమా ఎలా ఉందని వాళ్లను అడిగి కనుక్కోవాలి. హైదరాబాద్‌లో ఉన్న తెలుగు ప్రేక్షకుల మధ్య కూర్చొని సినిమా చూడాలి. ఎందుకంటే వాళ్లు సినిమాను బాగా ఎంజాయ్ చేస్తున్నారు' అని అమితాబ్ అన్నారు. ఇక 'కల్కి' పూర్తి కాన్సెప్ట్ గురించి నాగ్ అశ్విన్ మాట్లాడుతూ.. 'ఇది మహాభారతంలో జరిగే చివరి ఘట్టం' అని క్లారిటీ ఇచ్చారు. మరోవైపు 'కల్కి' వసూళ్ల వర్షం కురిపిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటి వరకు ఈ మూవీ రూ.900 కోట్లకు పైగా వసూలు చేసినట్లు చిత్ర బృందం తాజాగా ప్రకటించింది. అలాగే ఈ సినిమా ఓటీటీ విడుదల గురించి కూడా కొన్ని వార్తలు సోషల్ మీడియాలో ప్రచారమవుతున్నాయి. ఆగస్టు 15నుంచి ఇది ఓటీటీలోకి రానున్నట్లు తెలుస్తోంది.

## వినూత్నంగా కిరణ్ అబ్బవరం సినిమా టైటిల్




హైదరాబాద్,జూలై10 అక్షరం న్యూస్)

యువ నటుడు కిరణ్ అబ్బవరం వైవిధ్యమైన కథలను చేస్తూ ముందుకు వెళుతున్నాడు. ఈ కోవలోనే ఇప్పుడు కిరణ్ ఒక భారీ పీరియాడిక్ థ్రిల్లర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ సినిమాకి ఒక వెరైటీ టైటిల్ ని కూడా పెట్టాడు. ఇంతకీ ఆ సినిమా టైటిల్ ఏంటో తెలిస్తే ఆశ్చర్యపోతారు. ఈ సినిమాకు 'క' అనే ఆసక్తికరమైన టైటిల్ ఈరోజు ప్రకటించారు. టైటిల్ అనౌన్స్ మెంట్ పోస్టర్ లో కిరణ్ అబ్బవరం మేకోవర్ ఆసక్తి కలిగిస్తోంది. ఈ సినిమాను చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో నిర్మిస్తున్నారు. ఈ సినిమాకి దర్శకత్వం కూడా ఇద్దరు చేస్తున్నారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు, ఈ సినిమా కథ ఒక విలేజ్ బ్యాక్ డ్రాప్ తో వస్తోంది. అంతే కాకుండా ఇది ఒక యాక్షన్ థ్రిల్లర్ కథగా కూడా రూపొందిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ కూడా పూర్తయ్యింది అని చెపుతున్నారు. ప్రస్తుతం ఈ 'క' సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి అని చెపుతున్నారు. త్వరలో 'క' సినిమాను తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకురాబోతున్నారు. కొంత విరామం తీసుకొని కిరణ్ అబ్బవరం చేస్తున్న ఈ 'క' సినిమా ప్రకటన ఆసక్తిని రేపుతోంది.

## వరుస ఆఫర్లతో కోమల్ శర్మ దూకుడు

### గోట్ మంచి విజయం సాధిస్తుందని ధీమా



హైదరాబాద్,జూలై10 అక్షరం న్యూస్)

తమిళంలోనే కాకుండా, మాలీవుడ్, బాలీవుడ్ చిత్రాల్లో వరుస ఆఫర్లతో దూసుకెళుతుంది మాజీ మిస్ తమిళనాడు, స్క్వాష్ ప్లేయర్, హీరోయిన్ కోమల్ శర్మ.ప్రస్తుతం తమిళ , మలయాళాల్లో మోహన్ లాల్, విజయ్ నటిస్తున్న రెండు భారీ ప్రాజెక్టు చిత్రాలలో నటిస్తున్న ఈ ముద్దగుమ్మ ఈ చిత్రాలతో తన సినిమా కెరీర్ టర్న్ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తోంది. తమిళనాడులో పుట్టి పెరిగిన కోమల్ శర్మ రెండు సార్లు మిస్ తమిళనాడు కిరీటం దక్కించుకుంది. ఆపై స్క్వాష్ ప్లేయర్‌గా తమిళనాడు తరుపున ఆడి రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో చాంఫియన్ షిప్‌లు సైతం గెలిచింది. 2013లో సీనియర్ దర్శకుడు ఎస్.ఏ.చంద్రశేఖర్ దర్శకత్వంలో వచ్చిన 'చట్టప్పడి కుట్రం' అనే సినిమా ద్వారా కోలీవుడ్‌కు పరిచయమైన కోమల్ శర్మ ఆ తర్వాత 'అమైదిపడై-2', 'వైగై ఎక్స్‌ప్రెస్', 'పబ్లిక్', బాలీవుడ్‌లో హంగామా, తెలగులో అను అనే ఆరేడు చిత్రాల్లో నటించింది. ఎక్కువగా మోహన్‌లాల్, దర్శకుడు ప్రియదర్శన్ చిత్రాల్లో కనిపించి గుర్తింపు తెచ్చుకుంది ఈ ముద్దగుమ్మ కోమల్ శర్మ. ప్రస్తుతం మోహన్‌లాల్ తొలిసారి దర్శకత్వం వహిస్తూ రూపొందిస్తున్న బరోజ్ , తమిళంలో అగ్ర హీరో విజయ్ నటిస్తున్న కొత్త చిత్రం 'ది గోట్'లో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ సందర్భంగా ఆమో ఓ మీడియాతో మాట్లాడుతూ.. 'ది గోట్'లో హీరో విజయ్‌తో కలిసి నటించే సన్నివేశాలు ఎక్కువగా ఉన్నాయని సినిమా భారీ విజయం సాధించి తమిళ చిత్ర పరిశ్రమలో ఒక ట్రెండ్ సృష్టిస్తుందన్న నమ్మకం ఉందన్నారు.

# హెూమాయాగలతోనే వర్షాలు,పాడిపంటలు సమృద్ధి





**- విద్యా ప్రాప్తికి, సంకట విమోచన కార్యాలకు గణపతి హెూమాలు.**
**- మహాగణపతి స్వామి వారికి సామూహిక లక్ష గరిక అర్చన పూజలు.**
**- శ్రీకృష్ణ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ.**

**నాగర్ కర్నూల్ జూలై 10 ( అక్షరం న్యూస్):** విద్య అభ్యసన సమయంలో ఆటంకాలు, సంకటాలు కలగకుండా నివారిస్తూ విద్యాప్రాప్తికి గణపతి స్వామివారిని శాస్త్రోక్తంగా హెూమాలతో భక్తులు కొలిచారని శ్రీకృష్ణ పిఠాధిపతి శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఓంనగర్ కాలనీలో ఈనెల 7నుండి 21 వరకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న శ్రీకృష్ణ కాలచక్రం అయుత చండీ, అతి రుద్రం,శ్రీ సీతారామ సామ్రాజ్య పట్టాభిషేకం 83వ విశ్వశాంతి మహాయాగ మహెూత్సవంలో భాగంగా 4రోజు బుధవారం ఉదయం గోపూజ యాగశాల ప్రదక్షిణ మొదలు అత్యంత వైభవంగా వేద హెూమాలు చండీహెూ మాలు రుద్రహెూమాలు రామాయణం భాగవత సుందరకాండ చతుర్వేద హెూమాలు సామవేద యజుర్వేద,ఆధర్వణ,వేద ఋగ్వేద,ఋత్వికులు వేద మూర్తులైన బ్రాహ్మణులతో వేద మంత్రోచరణాల మధ్య వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా నిత్యము జరిగేటటువంటి సామూహిక హెూమాలలో భాగంగా సంతాన ప్రాప్తికి పుత్ర కామేష్టి హెూమాలు నిర్వహించారు. భక్తులచే సామూహికంగా శ్రీ సిద్ధి బుద్ధి సమేత గణపతి స్వామి వారి కళ్యాణం ఉత్సవం కన్నుల పండుగగా నిత్యం నిర్వహించే కార్యక్రమాలలో ఆటంకాలు జరగకుండా, సంకట విమోచన,విద్యా సంప్రాప్తికి జన్మరత్న గోచార రీత్యా గ్రహదోష పరిహారం చెందుటకు గణపతి స్వామి వారి కళ్యాణం హెూమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి గణపతి స్వామి వారికి భక్తిశ్రద్ధలతో లక్ష గరిక అర్చన కార్యక్రమంలో పాల్గొన్నారు.శ్రీకృష్ణ, గణపతి స్వామివారి యొక్క నామస్మరణతో జయ జయ ధ్వనులతో మండపం అంతా కిక్కిరిసింది.పూజ అనంతరం బ్రాహ్మణులు భక్తులందరికీ వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఈ ప్రాంత భక్తులు హెూమయాగల నిర్వహణకు ద్రవ్య వస్తు ధన రూపేనా సహకరించాలన్నారు.అతి రుద్ర చండి ఇతర హెూమాలకు సహకరించిన దాతలకు సేవాకర్తలకు యువత,పురుష,మహిళ భక్తులందరికీ స్వామివారి ఆశీర్వాద అనుగ్రహ భాషణం చేశారు.అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ఈరోజు 8వేల మంది వరకు అన్న ప్రసాదం స్వీకరించారు. ఈనెల 11న గురువారం నాడు ఉదయం శ్రీ లక్ష్మీ కుబేర సహిత ధన్వంతరి హెూమాలు,పుత్ర కామేష్టి హెూమాలు,సాయంత్రం 6 గంటలకు శ్రీ సీతారామ కళ్యాణ మహెూత్సవం వేదం మూర్తులైన బ్రాహ్మణులచే శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలలో ఈ ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపా కటాక్షాలు పొందాలని ఆయన అన్నారు.

## వారణాసిలో జరిగే చండీ యగంకు వెళ్లిన వేద పాఠశాల విద్యార్థులు



**ఖమ్మం/ వైరా జూలై 10 (అక్షరంన్యూస్):** శ్రీ భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలు సందర్భంగా వారణాసి మహాక్షేత్రంలో సహస్ర చండి సహితి అతిరుద్ర నవగ్రహ లక్ష్మీ గణపతి మహామృత్యుంజయ సందర్భంగా వైరా లోని వేద పాఠశాల విద్యార్థులు బుధవారం వారణాసి వెళు న్న సందర్భంగా వైరా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లయన్ పాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ వైరా యొక్క ప్రాముఖ్యతను వేద పాఠశాల విద్యార్థులు వారణాసిలో జరిగే త్యాగంలో చాటి చెప్పాలని వేద పండితులు దీవెనలు భక్తులకు ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరావు , ట్రెజరర్ మరికంటి రాజగోపాల్, చింతోజు నాగేశ్వరావు, కొల్లా రాంబాబు, రాము తదితరులు పాల్గొన్నారు.

## మినిమమ్ వేజ్ బోర్డ్ చైర్మన్‌కి శుభాకాంక్షలు



**జ్యోతి నగర్ జులై 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** హైదరాబాదులోని లేబర్ కమిషనర్ ఆఫీస్ లో సింగరేణి కార్మిక నాయకులు, సింగరేణి వేజ్ బోర్డు మెంబర్ బి. జనక్ ప్రసాద్ మినిమం వేజ్ బోర్డు చైర్మన్ గా పదవి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా బుధవారం తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు లి రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం పుష్పగుచ్చమిచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంత కాంగ్రెస్ పార్టీ సీనియర్ సింగరేణి కార్మిక నాయకులు గౌరవ జనప్రసాద్ రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని అలాగే మినిమం వేస్ బోర్డు చైర్మన్గా నియమితులైన జనక్ ప్రసాద్ కి హృదయపూర్వక హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో మంత్రివర్యులు శ్రీధర్ బాబు తో పాటు రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ నరసింహారెడ్డి ధర్మపురి తో పాటు తదితర ప్రముఖ నాయకులతో పాటు అధికారులు పాల్గొన్నారు.

# బల్కంపేట ఎల్లమ్మ తల్లికి బోనాలు





**జ్యోతి నగర్ జిల్లా ఉపాధి పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** బుధవారం రోజున హైదరాబాదులో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బాల్కంపేట ఎల్లమ్మ కళ్యాణ మహెూత్సవంలో మంత్రివర్యులు రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మార్చులు పొన్నం ప్రభాకర్ గారు అలాగే డిప్యూటీ సీఎం గౌరవ భట్టి విక్రమార్క సతీమణి నందిని తో రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాగూర్‌లి అమ్మవారి కళ్యాణ మహెూత్సవానికి హాజరై పట్టు వస్త్రాలు సమర్పించారు. విశేష పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న అనంతరం రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలతో పాటు సుఖశాంతులు ఆర్థికపరమైన ఇబ్బందులు లేకుండా రాష్ట్ర ప్రజలందరినీ చల్లగా కాపాడు తల్లి అని కోరుకోవడం జరిగినది. అలాగే అమ్మవారి బోనాలు నెత్తిన పెట్టుకొని అమ్మవారికి బోనాలు సమర్పించడం జరిగినది. బాల్కంపేట ఎల్లమ్మ కళ్యాణ మహెూత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన నాయకులతో పాటు భక్తులు ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎక్కిరాల సుగుణమ్మ కి ఘన నివాళులర్పించిన సిపిఎం తల్లాడ మండల కమిటీ



**ఖమ్మం/తల్లాడ జూలై 10 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలం కుర్నవల్లి లో సిపిఎం సానుభూతిపరిరాలు ఎక్కిరాల సుగుణమ్మ ఇటీవల మృతి చెందారు. వారి సంస్మరణ దినం సందర్భంగా సుగుణమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ సుగుణమ్మ పార్టీ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేశారని ఆమె కుటుంబ సభ్యులను పార్టీ అభివృద్ధికి కృషి చేసేలా ప్రోత్సహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు సేలం సత్యనారాయణ రెడ్డి, నల్లమోతు మోహన్ రావు, సేలం ఫకీరమ్మ, కళ్యాణ కృష్ణయ్య, పులి కృష్ణయ్య, చల్లా నాగేశ్వరరావు, షేక్ నన్నే సాహెబ్, తెనాలి కృష్ణమ్మ, కట్టా దర్గయ్య, పామర్తి, సత్యం ఐలూరి రామిరెడ్డి, ఏలూరు సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలను ఖాతరు చేయని కాంట్రాక్టర్

**- మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 10 అక్షరం న్యూస్:** నిబంధనలను ఖాతరు చేయకుండా, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని నాగేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య కోరారు. మండలంలోని నాగెపల్లి గ్రామంలో బుధవారం నిర్మితమవుతున్న డ్రైనేజీ పనుల వద్ద విలేకరుల సమావేశం నిర్వహించిన మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య మాట్లాడుతూ నాగేపల్లి గ్రామంలో నిర్మిస్తున్న మెయిన్ డ్రైనేజీ నిర్మాణంలో అవకతవకలకు పాల్పడుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న సదరు కాంట్రాక్టర్ పై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని అన్నారు. సదరు కాంట్రాక్టర్ అనుకూలంగా ఉన్నవారికి అనుగుణంగా, కానివారికి కష్టతరం అయ్యేలా వ్యవహరిస్తున్నారన్నారు. గ్రామంలో నిర్మిస్తున్న మెయిన్ డ్రైనేజీ ఒక స్థలంలో రహదారి కంటే కిందికి, మరో స్థలంలో రహదారికి ఎత్తుగా డ్రైనేజీ నిర్మిస్తూ అవకతవకలకు పాల్పడుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా డ్రైనేజీ నిర్మాణంలో ప్రభుత్వ ఆర్ అండ్ బి అధికారి పర్యవేక్షణ లేకుండానే పనులు చేస్తూ, డ్రైనేజీ నిర్మాణానికి కాలువ తవ్వకుండానే బెడ్డు నిర్మిస్తూ నాసిరకపు పనులు చేస్తున్నారన్నారు. నిర్మాణంలో పనులను పర్యవేక్షించాల్సిన ప్రభుత్వ అధికారి ఇటువైపుగా రాకపోవడాన్ని ఆసరాగా చేసుకోని ఇష్టారాజ్యంగా వివరిస్తున్న సదరు కాంట్రాక్టర్ సూపర్వైజర్ లను ట్యూబ్స్ టెస్ట్ చేశారా అని ప్రశ్నిస్తే కాంక్రీట్ మిక్సర్ ప్లాంట్ లోనే ఉంటాయని ఇక్కడ మరల టెస్ట్ చేయరని వింత జవాబులు ఇచ్చారన్నారు. డ్రైనేజీ నిర్మాణంలో వైబ్రేటర్ వాడడం లేదని ప్రశ్నిస్తే చేతి కర్రతో పనికానిస్తున్నామని నిర్లక్ష్యపు సమాధానం చెబుతూ, అవి ఏవి మాకు సంబంధం లేదనీ, పని చేస్తున్నాం మీకు ఏమైనా అనుమానం ఉంటే కంప్లైంట్ చేసుకోమనీ అహంకార ధోరణిని ప్రదర్శిస్తున్నారన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ శ్రీహర్ష ప్రత్యేక దృష్టి దారించి నాగపల్లి గ్రామంలో నిర్మితమవుతున్న డ్రైనేజీ అవకతవకలపై విచారణ జరపాలని సంబంధిత కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలి



**ములుగు/నూగూరు వెంకటాపురం/జులై 10/ అక్షరం న్యూస్:** గిరిజన చట్టాలకు విరుద్ధంగా మండల కేంద్రంలో నిర్మిస్తున్న బహుళ అంతస్తుల అక్రమ నిర్మాణా లు నిలుపుదల చేసే విధంగా చర్యలు తీసుకోవా లని బుధవారం జి.ఎస్.పి. ములుగు జిల్లా అధ్య క్షులు రేగ గణేష్ తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్ కు వినతి పత్రం అందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..వెంకటాపురం (జెడ్)సర్వే నెంబ రు 2/69లో గిరిజనేతరులు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేపడు తుంటే రెవెన్యూ అధికారులు చూసి చూడన ట్టుగా వ్యవరిస్తున్నారని మండిపడ్డారు.గతంలో ములుగు జిల్లా సబ్ కలెక్టర్ గా విధులు నిర్వర్తిం చిన వీపీ గౌతమ్ మండల కేంద్రంలో ప్రభుత్వ భూములను గుర్తించి రక్షణ దిమ్మలు ఏర్పాటు చేసిన గిరిజనేతరుల అన్యాక్రాంతానికి గుర య్యాయని అన్నారు.ఏజెన్సీ ప్రాంతంలో 1/70, పిసా చట్టాలను అమలు చేయని అధికారులను మైదాన ప్రాంతానికి బదిలీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జి.ఎస్.పి ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు చింత మోహన్,జిల్లా ప్రధాన కార్యదర్శి కణితి వెంకటకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## పని వద్దు.. బడి ముద్దు..

**ములుగు/నూగూరు వెంకటాపురం/జూలై 10/ అక్షరం న్యూస్:** పద్నాలుగు సంవత్సరాల లోపు వయసు కలిగిన పిల్లలు పనికి వద్దని వారికి బడి ముద్దని తల్లి దండ్రులు పనికి పంపించకుండా బడికి పంపించా లని ఐ.సి.డి.ఎస్.సి.డి.పి.ఓ ముత్తమ్మ,కాఫెడ్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ లూర్దు రాజు లు అన్నారు.బుధవారం మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో బాల్య వివాహాలు,బాల కార్మికులు, బాండెడ్ లేబర్,బాలల సంరక్షణ చట్టాల గురించి కాఫెడ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అవ గాహన సదస్సు ఏర్పాటు చేశారు.ముఖ్యఅతి థిగా హాజరైన లూర్దు రాజు,సి.డి.పి.ఓ ముత్త మ్మలు ప్రసంగించారు.పద్నాలుగు సంవత్సరాల లోపు పిల్లల్ని పనిలో పెట్టుకోవడం చట్ట రిత్యా నేరమని అన్నారు.పద్దెనిమిది సంవత్సరాలు నిండ కుండా పెళ్ళిళ్ళు చేయటం వల్ల కళ్యాణ లక్ష్మి పథకాన్ని కోల్పోతారని అన్నారు.అంగ న్వాడి కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలకు పాలు-గుడ్డు అందిస్తు న్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టికాహారాన్ని అందించడం జరుగు తుందని పిల్లలందరిని పంపించాలని తల్లిదండ్రు లకు సూచించారు.ఈ కార్యక్రమానికి కాఫెడ్ స్వచ్ఛంధ సంస్థ నుంచి వెంకటాపురం మండలం కోఆర్డినేటర్ హనుమంతు,వాజేడు మండలం కోఆర్డినేటర్ కామేష్,యానిమేటర్స్ పద్మ,ఇందిర, ఉష,నరేష్,ప్రశాంత్,గ్రామస్తులు పాల్గొన్నారు.



# పొంగులేటి శ్రీనన్న ఏ బాధ్యతలు అప్పగించినా నిర్వహిస్తాను

**- డిసిసిబి డైరెక్టర్, కామేపల్లి మాజీ జెడ్పిటిసి మేకల మల్లి బాబు యాదవ్**




**ఖమ్మం/తల్లాడ జూలై 10 (అక్షరంన్యూస్):** 2014 నుండి పొంగులేటి శీనన్న అనుచరుడిగా, ఆయన బాటలో నడుస్తున్నానని, ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా ఆయన వెంటే ఉంటానని, రాజకీయంగా గాని వ్యక్తిగతంగా గాని శీనన్న ఎలాంటి బాధ్యతలు అప్పగించినా , ఆ మాటే శిరోధార్యంగా భావించి నిర్వహిస్తానని డిసిసిబి డైరెక్టర్ కామేపల్లి మాజీ జెడ్పిటిసి మేకల మల్లి బాబు యాదవ్ తెలిపారు. బుధవారం నాడు పత్రికా విలేకరుల ఇష్టా గోష్టి కార్యక్రమంలో పాత్రికేయులు అడిగిన పలు ప్రశ్నలకు మల్లి బాబు యాదవ్ సమాధానం ఇచ్చారు. యాదృచ్ఛికంగా గత సంవత్సరం ఇదే రోజున పండితాపురం లో జరిగిన రాజకీయ గొడవల నేపథ్యంలో జైలుకు వెళ్లడం జరిగింది. ఈ విషయమై ప్రస్తావించగా మల్లి బాబు యాదవ్ సమాధానం ఇస్తూ, ఆనాడు జరిగిన రాజకీయ గొడవలలో ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని నా ప్రమేయం లేకున్నా, కాంగ్రెస్ పార్టీలో చేరడం వలన, కేవలం పొంగులేటి శీనన్న అనుచరుడుగా ఉండటం వలన అక్రమ కేసులు బనాయించ డం తో పాటు నా కుటుంబాన్ని మానసికంగా వేధించారని ఆవేదన వ్యక్తం చేశారు. 2004లో కీర్తిశేషులు,రాం రెడ్డి వెంకట్ రెడ్డి గారి హయాంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాతనే 2006లో నాపై బాంబు దాడి జరిగిందని వివరించారు. ఆ తర్వాత రాంరెడ్డి పార్టీలో నాకు ఎంతో ప్రాధాన్యమిచ్చి నన్ను ఒక సోదరుని లాగా చేరదీశారు. ఆ వ్యక్తిని జీవితాంతం మర్చిపోలేనని గుర్తు చేసుకున్నారు. 2013లో కామేపల్లి జడ్పిటిసి గా ఎన్నికయి, నాటి, ప్రస్తుతఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య గారి సహకారంతో మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగింది. ఒక ప్రశ్నకు సమాధానం గా మాట తప్పని వ్యక్తిగా, శీనన్న అభిమానిగా ఉన్న కోరం ను కొనియాడారు

పొంగులేటి శీనన్న ఆత్మీయ సమ్మేళనాలు ఎప్పుడైతే ఏర్పాటు చేశారో, ఆ రోజు నుండి బి ఆర్ ఎస్ పార్టీ శీనన్నపై , అనుచరులపై రాజకీయపు కక్ష సాధింపు ధోరణితో మానసికంగా శారీరకంగా అక్రమ కేసులు బనాయించి వేధించడం జరిగిందని, దానిలో భాగంగా నాటి ఎమ్మెల్యే, మంత్రి నన్ను ఒత్తిడికి గురి చేయడమే కాకుండా డిసిసిబి డైరెక్టర్ పదవి నుండి అక్రమంగా తొలగించడానికి ప్రయత్నిస్తే న్యాయస్థానం నుండి స్టే తీసుకోవడం జరిగిందని, అదేవిధంగా గ్రామ మండల స్థాయిలో నన్ను నమ్ముకున్న ప్రజలు కార్యకర్తలపై అధికార పార్టీ అహంకారంతో దాడులు చేస్తే ఎదుర్కొనడం జరిగిందని వివరించారు. చావో రేవో తేల్చుకోవడానికి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయడం జరిగిందని, భగవంతుని ఆశీర్వాదం వలన ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించుకున్నారని, అప్పటివరకు అధికార పార్టీ అహంకారంతో చిత్రహింసలు పెట్టినవారిని, తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. పొంగులేటి ప్రధాన అనుచరుడుగా రాష్ట్రస్థాయిలో కార్పొరేషన్ చైర్మన్ పదవికి మీరు నామినేట్ అవుతున్నారని, పత్రికలలో ప్రచారం జరిగింది కదా అని అడిగిన విలేకరుల ప్రశ్నకు పొంగులేటి శీనన్న విశ్వాసంతో నాకు ఎలాంటి బాధ్యతలు ఇచ్చినా తప్పక నిర్వహిస్తానని, నా తుది శ్వాస వరకు పొంగులేటి అనుచరుడుగా మిగిలిపోతానని తెలిపారు.

## పురాతన భవనంపై భారీ షెడ్డు నిర్మాణం.

**- అక్రమ షెడ్లపై జోనల్ కమిషనర్ దృష్టి పెట్టాలి**
**- వత్తాసు పలుకుతున్న జిహెచ్ఎంసి అధికారులు.!**
**- తక్షణ చర్యలు తీసుకోవాలని మిద్దెల మల్లారెడ్డి డిమాండ్**





**శేరిలింగంపల్లి జూలై 10 అక్షరం క్రైమ్ న్యూస్ ప్రతినిధి:** చందానగర్ డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి ఆఫీసుకు కూత వేటు దూరంలో ఎలాంటి అనుమతులు లేకుండా దాదాపు 40నుండి 50 సంవత్సరాల పాత పురాతన భవనం అను వర్ణించర్ అనే వ్యాపార సంస్థ అనుమతులు లేకుండా భవనము పైన భారీ షెడ్డు నిర్మిస్తున్నారు, ఇది చాలా పురాతనమైన భవనము కావున నిత్యము ఇందులో ప్రజలు ఎంతో మంది వ్యాపారానికి వచ్చి తిరుగుతూ ఉంటారు వీరికి ఏదైనా ప్రమాదం జరిగినచో.. బాధ్యులు ఎవరు?.. ముందే వర్షాకాలం.. ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నవి పాత పురాతన భవనములను తొలగించాలని కావున పరిశీలించి జిహెచ్ఎంసి అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజల కోసం ప్రజల పక్షాన కోరుతున్న మిద్దెల మల్లారెడ్డి.

## మత్స్య కార్మికులను ప్రభుత్వం అన్ని రంగాలుగా ఆదుకోవాలి

**- జిల్లా మత్స్య కార్మిక సహకార సంఘం అధ్యక్షుడు పి శ్రీధర్**




**వికారాబాద్, జూలై 10, అక్షరం న్యూస్ :** మత్స్యకారులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు పి శ్రీధర్ ప్రభుత్వాన్ని కోరారు, బుధవారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘ ఆధ్వర్యంలో మోమిన్ పేట నంది వాగు ప్రాజెక్ట్ ఆవరణలో జాతీయ మత్స్య కారుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని మత్స్య కార్మికులు వెనుకబడి ఉన్నారని వారందరినీ ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలో మత్స్య కార్మికులకు ప్రాధాన్యత కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని సూచించారు ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారి ఎం సౌజన్య, జిల్లా మత్స్య కార సహకార సంఘం ఉపాధ్యక్షులు అన్యం నరసింహులు,డైరెక్టర్లు బోయిని రాజు, బంటు పెంటయ్య,మత్స్యశాఖ అధికారులు మణిందర్ మహేష్ ప్రశాంత్, రంజిత్ హనుమంతు నర్సింలు మత్స్యకారులు, అంబదాస్ అంజన్న రాజు తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ డివిజన్ లో మౌలిక వసతులకు కృషి చేయాలి

**- కార్పొరేటర్ హమీద్ పటేల్.**



**శేరిలింగంపల్లి జూలై 10 అక్షరం న్యూస్ ప్రతినిధి:** శేరిలింగంపల్లి నూతన జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలసిన కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్. శేరిలింగంపల్లి సర్కిల్ జోనల్ కార్యాలయం నందు శేరిలింగంపల్లి సర్కిల్ జోనల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉపేందర్ రెడ్డి ని మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్ తో కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ మర్యాద పూర్వకముగా కలవటం జరిగింది. ఈ సందర్బంగా కొండాపూర్ డివిజన్ పరిధిలోని నెలకొన్న పలు సమస్యలు గూర్చి వివరించారు. ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి పనులు, ఇంకా మిగిలిన పలు అభివృద్ధి పనులు గూర్చి వివరించటం జరిగింది.

## వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాభివృద్ధికి సహకరించండి..

**- వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కి వినతి..**



**ఖమ్మం/వైరా జూలై 10 (అక్షరంన్యూస్):** వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి సహకరించాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కి వినతిపత్రం సమర్పించినట్లు, వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం సత్యనారాయణ తెలిపారు. 1977 సంవత్సరంలో వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని, గతంలో నిర్మించిన తరగతి గదులు ప్రస్తుతం శిథిలావస్థ చేరుకున్నాయని, ప్రస్తుతం 15 శాశ్వత తరగతి గదులు అవసరం ఉన్నదని తెలిపారు. వైరా చుట్టుపక్కల పదో తరగతి పాస్ అయిన బాలికలకు ఇంటర్మీడియట్ చదవడానికి హాస్టల్ లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని , కళాశాలకు అనుబంధంగా బాలికల హాస్టల్ ఏర్పాటు చేయవలసిందిగా వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ మాట్లాడుతూ వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి ఖచ్చితంగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల టీచింగ్ నాన్ టీచింగ్ స్టాప్ పాల్గొన్నారు.

## రఘునాధపల్లి అంగడివేలం వాయిదా



**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జులై 10 :** మండల కేంద్రంలో ప్రతి గురువారం నిర్వహించే అంగడి (2024-2025 ) సంవత్సరానికి గాను నిర్వహించే అంగడి వేలం వాయిదా వేసినట్టు మండల స్పెషల్ ఆఫీసర్ రాజేందర్ తెలిపారు.గత సంవత్సరం అంగడివేలం 30 లక్షలకు గందే ప్రవీణ్ అంగడి వేలాన్ని దక్కించుకోని సంవత్సరం పాటు కొనసాగించడం జరిగింది. మొన్నటి వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అంగడి వేలాన్ని వాయిదా వేయడం జరిగింది. బుధవారం మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాల్లో జరిగిన అంగడి వేలాన్ని స్పెషల్ ఆఫీసర్ రాజేందర్,ఎంపీఓ వెంకటేశ్వర్లు సమక్షంలో నిర్వహించగా సీక్రెట్ టెండర్ లో అధికారులు ప్రకటించిన వేలం కంటే తక్కువ కోట్ వేయడంతో అధికారులు ఓపెన్ టెండర్ నిర్వహించడం జరిగింది. అధికారులు నిర్వహించిన అప్సెట్ ప్రైస్ కంటే తక్కువ వేయడంతో అధికారులు ఈ నెల 15వ తేదీకి వాయిదా వేయడం జరిగింది.ఈ వేలం పాటలో 16 మంది సభ్యులు పాల్గొనడం జరిగింది.

## మారేపల్లి గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభం



**మద్నూర్ / జులై 10 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** డోంగ్లీ మండలం మారేపల్లి గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బస్వారాజ్ తెలిపారు. మారేపల్లి గ్రామంలో వర్ష కాలం మూలంగా రోడ్డు పై నడవడానికి ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్న విషయాన్నీ ఎమ్మెల్యే కాంతారావు దృష్టికి తీసుకోవెళ్లడం జరిగింది. గ్రామస్థుల యొక్క సమస్యలు సత్కారం పరిష్కారం కొరకు ఎఫ్. డి. యఫ్. నిధుల నుండి 5 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. బుధవారం రోజున పార్టీ మండల అధ్యక్షుడు బస్వారాజ్ పటేల్ ఆదేశాలు అనుసరంగా మండల పార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మారేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సిసి రోడ్డు పనుల నిర్మాణం కొరకు పూజలు చేసి పనులు ప్రారంభించడం జరిగింది. ఎమ్మెల్యే కాంతారావు కు మారేపల్లి గ్రామస్థులు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో శివాజీ పటేల్ , గజ్జు దేశాయి, శశాంక్ పటేల్, పరమేష్ పటేల్, నాగేష్ పటేల్, శివాజీ పటేల్, వసంత్ పటేల్, శంకర్, ఇబ్రహీం, గజ్జు దేశాయి, శ్రీధర్ గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎన్టిపిసి రామగుండం, తెలంగాణలో సదరన్ రీజియన్ స్పోర్ట్స్ మీట్ ముగింపు వేడుకలు






**జ్యోతి నగర్ జులై 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** సదరన్ రీజియన్ స్పోర్ట్స్ మీట్ చివరి రోజు వన మహోత్సవ్ %d% మాస్ ట్రీ ప్లాంటేషన్ మరియు ధన్వంతరి ఆయుష్ వాటిక ప్రేమ్ ప్రకాష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో, డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు సమక్షంలో జరిగింది. ఎస్ ఎన్ పా ణిగ్రాహి, ఆర్ హెచ్ ఓ ఆర్ (సౌత్), జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు. హెచ్ఆర్ అధికారిణి ప్రజ్ఞాన్ ప్రియదర్శిని నేతృత్వంలోని రామగుండం మహిళా బ్యాడ్మింటన్ జట్టు విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది.సి సి జీజేడ్ట్ సింహాద్రి మేల్ క్రికెట్ టీమ్ తమ మ్యాచ్లో రామగుండంపై విజయం సాధించింది. రీజనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రేమ్ ప్రకాష్, రామగుండం %d% తెలంగాణకు చెందిన మొత్తం ఆర్గనైజింగ్ కమిటీ చేసిన కృషిని అభినందించారు. రోజువారీ జీవితంలో మరిన్ని క్రీడలు మరియు శారీరక కార్యకలాపాలను చేర్చడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. కేదార్ రంజన్ పాండు, , నిజమైన క్రీడాస్ఫూర్తితో పోటీపడిన ఆటగాళ్లందరూ విజేతలని వ్యాఖ్యానించారు.
"ఏ జట్టు గెలుస్తుందనేది ముఖ్యం కాదు ఎందుకంటే చివరికి ఇది మొత్తం ఎన్టి టి పి సి విజయం" అని పాణిగ్రాహి అన్నారు.
అవార్డు పంపిణీ కార్యక్రమంతో కార్యక్రమం ముగిసింది. ఫలితాలు



ఈ క్రింది విధంగా ఉన్నాయి:

**మహిళా బ్యాడ్మింటన్ టోర్నమెంట్:**

1. రామగుండం %d% తెలంగాణ, 2. సింహాద్రి, 3. -వల్లూరు

పురుషుల క్రికెట్ టోర్నమెంట్:

1. సింహాద్రి, 2. రామగుండం %d% తెలంగాణ, 3. సదరన్ రీజియన్ హెడ్ క్వార్టర్

నాలుగు రోజుల టోర్నమెంట్లో ఐదు ప్రాజెక్ట్లు మరియు దక్షిణ



ప్రాంతం నుండి 100 మందికి పైగా పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్లు , ఎల్బీసీ సెంట్రల్ కమిటీ మెంబర్ బాబర్ సలీం పాషా, , సీనియర్ దీప్తి మహిళా సమితి సభ్యులు, స్పోర్ట్స్ కౌన్సిల్ బృందం, యూనియన్ మరియు అసోసియేషన్ల ప్రతినిధులు, అన్ని క్రీడాకారులు మరియు అంకితమైన ఎస్ ఆర్ ఎస్ ఎం-2024 బృందం మరియు ఉద్యోగుల కుటుంబ సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీకి వైకుంఠ రథం బహుకరణ

**కరీంనగర్, తిమ్మాపూర్ జూలై 10 (అక్షరం న్యూస్):** మానకొండూర్ మండలం ఊటూరు గ్రామానికి చెందిన ముద్దసాని మోహన్ రెడ్డి (75) తన తల్లి-తండ్రులు మాణిక్యమ్మ - కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం గ్రామపంచాయతీకీ వైకుంఠ రథాన్ని బహుకరించారు.వైకుంఠ రథం బహుకరించి సంవత్సరం గడుస్తున్నా మోహన్ రెడ్డి చేసిన సహాయాన్ని ఎవరు గుర్తించకపోవడంతో ఇటీవల వైకుంఠ రథానికి గ్రామ పంచాయతీ ఆవరణలో తన భార్య శ్రీలత జ్ఞాపకార్థం ఒక షెడ్డును కూడా మోహన రెడ్డే నిర్మింపజేయడంతో గ్రామంలోని చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం మోహన్ రెడ్డికి సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు రామచంద్రం మాట్లాడుతూ... మోహన్ రెడ్డి ఊరికి తన వంతు సహాయం చేయాలనే ఉద్దేశంతో ఏడాది క్రితం వైకుంఠ రథాన్ని బహుకరించారని అది కొన్ని సంవత్సరాలు ప్రజలకు ఉపయోగపడే విధంగా పాడవకుండా ఉండాలని ఈ మద్యే దానికి ఒక షెడ్డును కూడా మోహన్ రెడ్డి ఏర్పాటు చేశారని, ఆయన కంటే ఆస్తులు ఎక్కువ ఉన్నవారున్నారని కానీ ప్రజలకు సహాయం చేసే ధైర్యం కూడా ఉండాలని ఆపదలో ఎదుటి వ్యక్తికి సహాయం చేయలేని మనసులు ఉన్న ఈ రోజుల్లో ఊరి ప్రజల కోసం 16 లక్షలు ఖర్చు చేయడం మామూలు విషయం కాదని ఆయన ప్రశాంత జీవితం గడిపే వయసులో ఉన్నా ఊరి ప్రజల కోసం వైకుంఠ రథాన్ని బహుకరించడం చాలా గొప్ప విషయమని కరీంనగర్ జిల్లాలోనే మోహన్ రెడ్డి లాంటి వ్యక్తి లేడని కొనియాడుతూ ఆయన మంచి మనసును అభినందించి గ్రామ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎంపీటీసీ ఊష కోయిల లక్ష్మణ్ మాట్లాడుతూ..... ఎవడు ఎక్కడ పోతే నాకేంటని, పది రూపాయలు కూడా దానం చేయని మనుషులున్న ఈ రోజుల్లో గ్రామంలో బీదస్తులు చనిపోతే దాహన సంస్కారాలకు ఇబ్బంది పడడం



చూసి చెలించిపోయిన మోహన్ రెడ్డి గ్రామ ప్రజలకు తన వంతు సహాయంగా ఏదైనా చేయాలనే ఉద్దేశంతో ఎవరు చేయని విధంగా వైకుంఠ రథం దాని షెడ్డు నిర్మాణానికి 16 లక్షలు ఖర్చు చేశాడని, ఇంత మంచి మనిషి మన గ్రామంలో ఉండడం ప్రజల అదృష్టమని ఆయనను గ్రామ ప్రజలు గుర్తుంచుకోవాలని భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించి చల్లగా చూడాలని కోరుకున్నారు. మోహన్ రెడ్డి మాట్లాడుతూ.... వైకుంఠ రథం దాని షెడ్డు నిర్మాణానికి తాను డబ్బులు ఖర్చు చేసినప్పటికీ నిర్మాణం పూర్తి కావడానికి పద్మశాలి సంఘం నాయకులైన రామచంద్రం, లక్ష్మణ్ ముఖ్య కారణమని నిర్మాణం పూర్తయ్యేవరకు తన వెంటే ఉంటూ పూర్తిగా



సహకరించారని, లక్ష్మణ్ దామోదర్ రెడ్డి మంత్రిగా ఉన్నప్పటి నుండి ఇప్పటి వరకు తనకు సహాయ సహకారాలు అందిస్తున్నాడని, వాళ్ళు నాకు రుణపడి ఉండడం కాదని తనకు సహకరించిన పద్మశాలి సంఘం నాయకులకు తానే రుణపడి ఉంటానని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ ఎంపీటీసీ ఊషకోయిల లక్ష్మణ్, చేనేత సహకార సంఘం చైర్మన్ ఊషకోయిల రామచంద్రం, సంఘం ఉపాధ్యక్షుడు మెరుగు లక్ష్మిరాజం, కార్యదర్శి దేవసాని రాజమౌళి, సంఘం అకౌంటెంట్ వేముల తిరుపతి, క్యాషియర్ శంకరయ్య, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

**- అన్ని రాయితీలను రైతుబంధును బ్యాంకుల ద్వారా ఎటువంటి షరతులు లేని రుణాన్ని పంటల భీమాను వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్**

**ఖమ్మం/తల్లాడ జూలై 10 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలం కుర్నవల్లిలో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం సేలం సత్యనారాయణ రెడ్డి ఇంటి వద్ద నల్లమోతు మోహన్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 40 శాతం మంది కౌలు రైతులే వ్యవసాయం చేస్తున్నారు. 2011 కౌలు చట్టం ప్రకారం భూ యజమానికి ఎటువంటి నష్టం లేకుండా కౌలు రైతులుగా గుర్తించి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకొని కౌలు రైతులను ఆదుకోవాలని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు అయినా ఇంతవరకు కౌలు రైతులపై స్పష్టమైన విధానాన్ని ప్రభుత్వం ప్రకటించలేదని ప్రతి సంవత్సరం ఏప్రిల్ మే నెలలోనే కౌలు రైతులను గుర్తించి రైతులకు ఇచ్చే అన్ని రాయితీలను రైతుబంధును బ్యాంకుల ద్వారా ఎటువంటి షరతులు లేని రుణాన్ని పంటల భీమాను వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా



స్పందించి వెంటనే ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీను అమలు చేయాలని అన్నారు. లేకపోతే కౌలు రైతులందరినీ సమీకరించి హామీలు అమలయ్యే వరకు పోరాటం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో సేలం సత్యనారాయణ రెడ్డి, సేలం పకీరమ్మ, పులి కృష్ణయ్య, కళ్యాణపు కృష్ణయ్య, వంగూరి లోకేశ్వరరావు, తెనాలి కృష్ణమ్మ, చల్లా నాగేశ్వరరావు, నన్నే సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన కాసుల బాలరాజ్



**మద్నూర్ / జూన్ 10 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** బాన్సువాడ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాసుల బాలరాజ్ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టడం జరిగింది. బుధవారం రోజున హైద్రాబాద్ లోని లకడిక పుల్ ప్రాంతం లో ఉన్నటువంటి ఆగ్రో ఇండస్ట్రీస్ కార్యాలయం లో ప్రభుత్వ సలహా దారులు మాజీ మంత్రులు షబ్బీర్ అలీ, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి , జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు, ఎంపీ సురేష్ షెట్కార్, ఉమ్మడి డిసిసిబి మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, పోచారం సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాసుల బాలరాజ్ ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు తీసుకోవడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే కాంతారావు, ఎంపీ సురేష్ షెట్కార్ కు కాసుల బాలరాజ్ ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమానికి బాన్సువాడ, జుక్కల్ నియోజక వర్గం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాసుల బాలరాజ్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## గుర్రపుడెక్క తొలగింపు పనులను ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్



**శేరిలింగంపల్లి జూలై 10 అక్షరం క్రైమ్ న్యూస్ ప్రతినిధి:** శేరిలింగంపల్లి డివిజన్ లోగల చాకలి చెరువులో పెరిగిన గుర్రపు డెక్క తొలగింపు ప్రక్రియ ను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఎంటమలజీ ఏఈ కిరణ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..గుర్రపు డెక్క పెరగడం వల్ల దోమలు విపరీతంగా వృద్ధి చెందే అవకాశం ఉందని తెలిపారు. దోమల నివారణకు ఒకవైపు చర్యలు తీసుకుంటూనే మరోవైపు గుర్రపుడెక్క తొలిగింపు పనులను నిర్వహిస్తున్నట్లు కార్పొరేటర్ పేర్కొన్నారు. దోమలు ఉత్పత్తి కాకుండా ఉండేందుకు గాను లార్వా దశలోనే నిర్మూలించేందుకు చెరువులో స్ప్రే చేయిస్తున్నామని అన్నారు. స్థానిక వాసులు పరిసర ప్రాంతలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే ఎలాంటి వైరల్ ఇన్ఫెక్షన్స్ రాకుండా నివారించవచ్చు అని సూచించారు. కార్పొరేటర్ ఎంటమాలజీ అధికారులతో చర్చించి దోమల బారిన ప్రజలు చాలా ఇబ్బందులను పడుతున్నారని, వైరల్ ఇన్ఫెక్షన్స్ వచ్చే అవకాశం ఉన్నందున త్వరితగతిన గుర్రపు డెక్క ను తొలగించమని ఆదేశించగా వారు స్పందించి పనులు ప్రారంభించినందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఎంటమాలజీ ఏఈ కిరణ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, ఎంటమాలజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609